


# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 29 ఆగస్టు 2025

పేజీలు 13


# పంపింగ్ మోటర్ల దొంగతనంపై మౌనం ఎందుకో?

గత కౌన్సిల్ సమావేశంలో దీనిపై కొందరు కౌన్సిలర్లు ప్రశ్నించినా నాకేం తెలియదంటూ మాట దాటేసిన మున్సిపల్ కమిషనర్

నేడు జరగనున్న కౌన్సిల్లో అయినా కౌన్సిలర్లు దీనిపై గట్టిగా ప్రశ్నిస్తారా ? అధికారులు సరైన సమాధానం చెబుతారా లేదో వేచి చూడాలి

లక్షల విలువ చేసే మోటర్లు మాయమైన ఎవరు నోరు మెదపరేమబ్బా

నేటి కౌన్సిల్లో దీనిపై నోరు మెదప వద్దంటూ సంబంధిత అధికారులు కొందరిని వేడుకున్నట్లు సమాచారం

మరి దీనిపై ప్రశ్నిస్తారా లేక వదిలేస్తారా చూద్దాం

అధికారుల నిర్లక్ష్యానికి గుత్తేదారులకు బిల్లులు రాక అవస్థలు... మరి అభివృద్ధి పనులు కొనసాగేదెలా..?

అనంతపురం, మేజర్ న్యూస్

మన ఇంట్లో ఏదైనా చిన్న వస్తువులు దొంగతనం జరిగితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి అష్ట కష్టాలు పడి అవి రికవరీ చేసేలా చేస్తాం. కొన్ని లక్షలు విలువ చేసే వస్తువులు మాయమై నెల రోజుల పైనే అవుతున్న ఇంతవరకు అధికారులలో ఎటువంటి చలనం లేదు. మాకేం తెలియదు అంటూ ఎవరికి వారే యమునా తీరై అన్నట్టుగా ఉన్నారు. ప్రభుత్వ సొమ్ము ఎక్కడికి పోతే మాకేంటి అన్న నిర్లక్ష్యమో ఎవరు ప్రశ్నించరులే అన్న ధైర్యమో తెలియదు కానీ నిమ్మకు నీరెత్తినట్లు కొందరు అధికారులు వ్యవహరిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే...

02



# అంతర్రాష్ట్ర మహిళా దొంగల ముఠా అరెస్ట్

## నలుగురు మహిళా దొంగల నుంచి 24 తులాల బంగారం స్వాధీనం.

**అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన జిల్లా ఎస్పీ జగదీష్.**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కనేకల్ సమీపంలో మహిళా దొంగలు బస్సులో వెళ్తున్న మహిళా ప్యాసింజర్ల బ్యాగులను, బ్యాగ్ లో ఉన్న బంగారాన్ని కాజేస్తున్న నలుగురు మహిళ దొంగల ముఠాను పోలీసులు, చాకచక్యంగా అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే, ప్రస్తుతం అరెస్టయిన నలుగురు అత్యంత సమీప బంధువులు... రక్త సంబంధీకులు. వీరిలో సుమతి ముఖ్యమై నిందితురాలు. వీరి ప్రధాన వృత్తి పూసలు, రోడ్ గోల్డ్ నగలు అమ్ముకోవడం. అయితే... ఈ వృత్తి వల్ల వచ్చే ఆదాయం కుటుంబ పోషణకు సరిపోకపోయేది కాదు. ఈనేపథ్యంలో ఎలాగైనా సులువుగా డబ్బు సంపాదించాలని భావించారు. వీరంతా ముఠాగా ఏర్పడి బస్సుల్లో ప్రయాణీకులను ఏమార్చి బ్యాగులను లిఫ్టింగులకు పాల్పడటం ఎంచుకున్నారు. ఏడాది కిందట ఈ నలుగురు కనేకల్లుకు వచ్చారు. కనేకల్ బస్టాండ్‌లో ఓ మహిళ ను గమనించారు. ఆమె తన లగేజ్ బ్యాగ్‌లో బంగారు నగల పెట్టెను జాగ్రత్తగా దాచడాన్ని చూసి, అదే బస్సులో ప్రయాణించారు. బస్సు రద్దీగా ఉన్న సమయంలో, వారు చాకచక్యంగా ఆమె బ్యాగ్ జిప్ తెరిచి అందులోని

03

## ధర్మవరం పట్టణానికి రూ.2.54 కోట్ల తాగునీటి ప్రాజెక్ట్

### ప్రతి ఇంటికి పుష్కలంగా తాగునీరు అందిస్తాం : మంత్రి సత్య కుమార్ యాదవ్



**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యల నుండి శాశ్వత పరిష్కారం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ 2945970/1/2025, తేదీ 28-08-2025 ప్రకారం, ధర్మవరం పట్టణ తాగునీటి సరఫరా ప్రాజెక్ట్ కోసం 2,54,64,746/- కోట్ల నిధులను మంజూరు చేసినట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, “నా ధర్మవరం పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యల నుండి శాశ్వత పరిష్కారం కల్పించడం నా ప్రథమ కర్తవ్యం. ధర్మవరం పట్టణం

మిగతా 2లో




## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని తనిఖీ చేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని బుధవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వినాయక చవితి పండుగ ఉన్నప్పటికీ ఆయన ప్రత్యేక చొరవతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చారు. ఈ సందర్భంగా అత్యవసర వైద్య విభాగాన్ని పరిశీలించి వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. పండుగ వాతావరణంలో ఆయా ప్రాంతాలలో ప్రమాదాలలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలను అందించేందుకు సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. జిల్లా వ్యాప్తం గా మాస్ క్యాజువాలిటీ చోటు చేసుకున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది వైద్యులుఅప్రమత్తంగా ఉండి అం దుబాటులో ఉండాలన్నారు. అత్యవసర వైద్య సేవలను త్వరితగతిన అందించేందుకు అందరి సహకారం అవసరమన్నారు. అత్యవసర వైద్య విభాగానికి అందించాల్సిన మెడిసిన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే ఎప్పటికప్పుడు పరితగతిన మెడిసిన్స్ అందించేందుకు ఏర్పాటు చేసుకోవాలన్నారు.


ఘనంగా వినాయకచవితి

04 పేజీలో





## పి.నారాయణపురం, తిమ్మాపురంలో పొలం పిలుస్తోంది..

### మండల వ్యవసాయ అధికారి శుభకర్..



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల పరిధిలోని పి నారాయణ పురం, తిమ్మాపురం గ్రామరైతు సేవా కేంద్రాల పరిధిలో గురువారం రైతుల అవగాహన కోసం పొలంపిలుస్తోంది కార్యక్రమం జరిగినది. ఇందులో అధికారులు కంది, వేరుశనగ, మొక్కజొన్నతో పాటు ఇతర పంటల పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించి,రైతులకు సాంకేతిక సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగారైతులతోమాట్లాడుతూ పంటలలో తగిన ఎరువుల వాడకం, పురుగు మందుల వినియోగం, వ్యాధి నిర్వహణ చర్యలపైసూచనలు ఇవ్వడంతో పాటు పంట బీమా,అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, పథకాల లబ్ధిని పొందే విధానం గురించి రైతులకు వివరించారు. అలాగే వ్యవసాయ యంత్రీకరణ ద్వారాఖర్చులు తగ్గించు కోవడం దిగుబడులు పెంపుదలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి జి.సుభాకర్, ఏఈఓలు, విఏఏలు రాజ్‌కుమార్, జైప్రకాష్ నారాయణ, పి.నారాయణపురం గ్రామ పంచాయతీ సర్పంచ్, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ సందేహాలను అడగగా అధికారులు రైతులకు సమాధానాలు తెలియజేశారు.

## లత్తవరం గ్రామంలో పోలీసుల తనిఖీలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వినాయక చతుర్థి ఉత్సవాలు ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఉరవకొండ ఎస్ఐ జనార్దన్ నాయుడు గ్రామస్తులకు సూచించారు. గురువారం మండలంలోని లత్తవరం గ్రామంలో పోలీస్ సిబ్బందితో కలిసి ఎస్సై జనార్దన్ నాయుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రామంలో అనుమానిత ప్రాంతాలు, ఇళ్లల్లో సోదాలు జరిపారు. అనుమానిత కొత్త వ్యక్తులు గ్రామంలో సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు . పాత నేరస్తులు సత్ప్రవర్తన తో మెలగాలని హెచ్చరించారు. వినాయక మండపాల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వినాయక నిమజ్జనంలో ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఎస్ఐ అమీర్ ఖాన్ పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం నూతన కమిటీ



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండల సమాచార హక్కు చట్టం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎంపిక చేశారు. గౌరవ అధ్యక్షులుగా బికే గోపాల్, అధ్యక్షులుగా శ్రీనివాసులు, కార్యదర్శులుగా రంగస్వామి, బిశలప్ప, ఉపాధ్యక్షులు ఈరన్న, కోదండరాములు, ఉపాధ్యక్షులు ప్రకాష్, సహాయ కార్యదర్శి జాకి, కోశాధికారి గోవిందరాజులు, మహిళ విభాగ అధ్యక్షురాలు కవిత, సలహాదారులు రామకృష్ణ 20మంది కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.

## మారుమోగుతున్న గణేష్ నామం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా బుధవారం నుండి వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహిసున్నారు. అనేక ప్రాంతాల్లో యువకులు వినాయక ఉత్సవసమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనల మేరకు వినాయక మండపాలను ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతోనూ, రంగురంగుల పూలతో మంట పాళ్ళును అందంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాలలోనూ జై బోలో గణేష్ మహారాజా అంటూ వినాయక నామాన్ని మోగిస్తున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొంటున్న ప్రజలు స్వామివారి ఆశీస్సులు పొందుతున్నారు. ఎక్కడ ఎవరికి ఇబ్బంది కలుగకుండా స్థానిక పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంది.

### పంపింగ్ మోటార్ల దొంగతనంపై

# మౌనం ఎందుకో?

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రశ్నిస్తారా లేక మనకెందుకులే అని వదిలేస్తారా : గుంతకల్లు పట్టణంలోని జి కొట్టాల రోడ్డుకు ఉన్నటువంటి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో పంపింగ్ మోటర్ల దొంగతనం జరిగిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇది జరిగి దాదాపు నెలన్నర రోజులు అవుతున్న ఇంతవరకు వాటిని దొంగతనం చేసినది ఎవరా అనేది ఎవరు కనిపెట్టలేదు. దీనిపై మున్సిపల్ అధికారులను అడిగితే మేము పోలీసులకు ఫిర్యాదు చేశాం వారు విచారణ చేస్తున్నట్లు చెప్పి చేతులు దులుపుకుంటున్నారు. దీనిపై పోలీసులను అడిగితే ఇంకా విచారణ చేస్తున్నాం అని అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ లక్షలు విలువ చేసే మోటార్లు దొంగతనం జరిగి ఎన్ని రోజులు అవుతున్నా ఇంతవరకు దొంగలను కనిపెట్టకపోవడంతో ప్రజల నుంచి అనేక విమర్శలు వస్తున్నాయి. దీని విషయమై గత కౌన్సిల్ సమావేశంలో కొందరు కౌన్సిలర్లు ప్రశ్నించగా మాకేం తెలియదు అన్నట్టుగా అధికారులు చేతులెత్తేశారు. అయితే నేడు జరగబోయే కౌన్సిల్ సమావేశంలోనైనా అధికారము, ప్రతిపక్షము అని తేడా లేకుండా అందరూ కౌన్సిలర్లు దీనిపై గట్టిగా గళం విప్పుతారో లేదో వేచి చూడాలి. అది లక్షలు విలువ చేసే ప్రభుత్వ సొమ్ము దీనిపై ఎవరైనా ప్రశ్నించవచ్చు కానీ


సూర్య
20 Aug 2025 - Page 3
పంపింగ్ మోటార్ల దొంగలు ఎవరబ్బా..?

గుంతకల్లులో మాత్రం ఎందుకో ఎవరు నోరు మెదపకుండా మౌనంగా ఉంటున్నారు. అయితే నేటి కౌన్సిల్ సమావేశంలో దీనిపై నోరు మెదపకుండ ఉండాలని కొందరిని కొందరు అధికారులు వేడుకున్నట్లు సమాచారం. అయితే నేడు ఏం జరుగుతుందో వేచి చూద్దాం. ఇదిలా ఉండగా గత రెండున్నర సంవత్సరాలుగా ఎన్నో అభివృద్ధి పనులు చేసిన గుత్తేదారులకు అధికారుల నిర్లక్ష్యం వల్ల బిల్లులు రావడం లేదు. అయితే ప్రస్తుతం ఈ కూటమి ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం చూసి వాటిని చేసేందుకు గుత్తేదారులు ఎవరు ముందుకు రావడం లేదు. దీంతో అభివృద్ధి పనులు నిలిచిపోయే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులలో చలనం వచ్చి వాటికి బిల్లులు మంజూరు చేస్తే గుత్తేదారులు మునుముందు ఇంకా అభివృద్ధి పనులను కొనసాగిస్తారు. అంతేకాకుండా గుంతకల్లు పట్టణంలో తాగునీరు, పారిశుధ్యము, పట్టణ అభివృద్ధి, ఇరుకు రోడ్లతో ట్రాఫిక్ అంతరాయము లాంటి అనేక సమస్యలు ఉన్నాయి వీటిపై ప్రశ్నిస్తే సమస్యలు తీరుతాయి.

## ధర్మవరం పట్టణానికి రూ.2.54 కోట్ల తాగునీటి ప్రాజెక్ట్

▸▸ మొదటి పేజీ తరువాయి

వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో, గత కొన్నేళ్లుగా తాగునీటి సమస్యలు తీవ్రంగా ఎదురవుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు నేను నిరంతరం రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి, ప్రతి దశలో కృషి చేశాను. ఆ కృషికి ఫలితంగా ఈ నిధులు మంజూరు అయ్యా యి" అని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా కలాజ్యోతి సర్కిల్ నుండి ఎర్రగుంటలోని 300 కేఎల్ సాంప్ వరకు పాత ఏసీ పైపులైన్ తొలగించి, కొత్తగా 300 మి.మీ డిఐకేపిఐకే 9 క్లియర్ వాటర్ పంపింగ్ మెయిన్ పైపులైన్ వేయనున్నట్లు తెలిపారు. ఈ పైపులైన్ అమలులోకి రాగానే పట్టణంలోని అన్ని కాలనీలు, కొత్త విస్తరణ ప్రాంతాలు సహా, ప్రతి ఇంటికి తగినంత శుద్ధమైన తాగునీరు అందేలా మౌలిక వసతులు బలోపేతం కానున్నాయి. మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ పనులకు కావలసిన నిధుల్లో 50% ధర్మవరం మున్సిపాలిటీ జనరల్ ఫండ్స్ నుండి, మిగిలిన 5 శాతం హవుడా నిధుల ద్వారా వినియోగించనున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన ప్రారంభించి, వేగంగా పూర్తి చేయడం ద్వారా ధర్మవరం ప్రజలకు తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం పట్టణ ప్రజలకు హామీ ఇస్తూ, "ప్రతి కుటుంబానికి శుద్ధమైన తాగునీరు అందించడం మా కట్టుబాటు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ ఎల్లప్పుడూ ధర్మవరం అభివృద్ధికి తోడ్పడుతుంది. ధర్మవరం అభివృద్ధి కోసం మేము చేపట్టిన ప్రతీ ప్రాజెక్ట్ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే దిశగా ముందడుగు వేస్తోంది" అని అన్నారు.



## ఊరూరా వినాయక చతుర్థి ఉత్సవాలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంతో పాటు ఊరూరా వినాయక చతుర్థి ఉత్సవాలను పురస్కరించుకొని గణేష మంటపాలు కొలువుదిరాయి. రెండో రోజు గురువారం వివిధ రూపాల్లో వాడవాడల కొలువుదీరిన గణపయ్యలు ఉత్సవ కమిటీ నిర్వాహకుల చేత ప్రత్యేక పూజలు అందుకున్నారు. పర్యావరణాన్ని కాపాడటంలో కొందరు ఆదర్శంగా నిలిచారు. బజరంగి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆరవ వార్డు తలారి వీధిలో వెలిసిన గణనాథుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్థానిక ఇందిరా నగర్ సమీపంలో లంబోదర ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 61కేజీల భారీ లడ్డూను కమిటీ సభ్యులు తయారు చేయించారు. లడ్డుకు స్థానిక గవి మఠంలో విశిష్ట పూజలు చేసి, ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఉంచి పట్టణ పురవీధుల్లో మంగళ వాయిద్యాల నడుమ ఊరేగించారు. మండలంలోని బూదగవి, ఆమిద్యాల, రాకెట్ల, వెలిగొండ తదితర గ్రామాల్లో వివిధ రూపాల్లో కొలువైన వినాయకుడు భక్తుల చేత విశిష్ట పూజలు అందుకుంటున్నారు. ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది, ఎస్సై జనార్ధన్ నాయుడు, శిక్షణ ఎస్ఐ అమీర్ ఖాన్ ఆధ్వర్యంలో పోలీసులు ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా మంట పాల వద్ద ప్రత్యేక నిఘా, పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

## తెలుగు భాష దినోత్సవం సందర్భంగా గిడుగు రామ్మూర్తి చిత్రపటం వితరణ

### ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలవాయిలో తెలుగు టీచర్ గా పని చేస్తున్న శ్రీధర్ రెడ్డి తాను పనిచేస్తున్న పాఠశాలకు కొంత రుణం తీర్చుకోవాలని మంచి ఉద్దేశంతో ఆగస్టు 29 తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు రామమూర్తి ఫోటో ఇవ్వ డం జరిగింది. అందుకు ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డిని, ప్రధానోపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్ అభినందించారు.

## ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

### వాడ వాడలా వెలసిన బొజ్జ గణపయ్యలు



**పామిడి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరూ ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి జరుపుకోవడం వెనుక పౌరాణికంగా చారిత్రకంగా అనేక కథానాలు ప్రచారంలో ఉన్నాయి. గణేశుని జననం గణపతి పండగ ప్రారంభానికి అత్యంత ప్రసిద్ధ కథ పార్వతీదేవి పరమేశ్వరుడు పుత్రుడైన గణేశుని జననం కైలాసంలో పార్వతి దేవి స్నానానికి వెళ్ళినప్పుడు ఆమె తన రక్షణ కోసం పసుపుతో ఒక బాలుడు విగ్రహం చేసి ప్రాణం పోసింది. ఆ బాలుడిని ఎవరిని లోపలికి అనుమతించవద్దని పార్వతీదేవి ఆజ్ఞాపించింది. అదే సమయంలో పరమేశ్వరుడు ఇంటికి రాగా బాలుడు అతడిని అడ్డుకున్నాడు. దీంతో కోపోద్రికుడైన శివుడు బాలుడు తలను ఖండించాడు. దీనివల్ల అనుగ్రహించిన పార్వతీదేవి ప్రలయాన్ని సృష్టించేందుకు సిద్ధపడింది. దేవతలంతా ప్రార్థించగా పార్వతి దేవిని శాంతింపచేయడానికి శివుడు బాలుడికి ఏనుగు తలను అమర్చి తిరిగి ప్రాణం పోశాడు. ఆనాటి నుంచి గణేశుడు విఘ్నాలను తొలగించే దేవుడిగా పూజల్లో మొదటివాడుగా పూజలు అందుకున్నాడు.

**వినాయక చవితి వ్రతం పూజా విధానం :** హిందువులు ఏ కార్యక్రమాన్ని ప్రారంభించిన లేదా పూజలు నోములు వ్రతాలు చేసిన ఎటువంటి విఘ్నాలు చేసిన ఆటంకాలు లేకుండా కొనసాగాలని తొలి పూజ గణనాథునికే చేస్తారు. పార్వతి తనయుడు అనుగ్రహం పొందితే అన్ని కార్యాలు జయం అవుతాయని ప్రజల నమ్మకం భాద్రప్రద శుక్లపక్ష చెవితి రోజును వినాయకుడిని జననం జరిగిందని గణాధిపత్యం వచ్చిందనే పలు కథలు ప్రచారంలో ఉన్నాయి. అయితే విఘ్నాదిపతిగా గణనాథుడు పూజలు అందుకుంటున్నాడు. ఈ వినాయక చవితి పండగను కుల మతాలకు అతీతంగా జరుపుకోవడం మరో విశేషం.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తాం**

**కళ్యాణదుర్గం అభివృద్ధి నా ముఖ్య లక్ష్యం**

**- ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబు**



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** పట్టణ పరిధిలోని బుధవారం ప్రజా వేదికలో బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లను ఎమ్మెల్యే సురేంద్రబాబు పంపిణీ చేశారు. ప్రజా వేదికలో దాదాపుగా 32మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో భూకబ్జాలకు, అరచాలకు పాల్పడి నియోజకవర్గ అభివృద్ధి చేయలేదని వైసీపీ నాయకులపై ఎమ్మెల్యే సురేంద్రబాబు మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కళ్యాణదుర్గం నియోజకవర్గానికి ఎక్కువమంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ రిలీజ్ చేశారని వర్షం వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి కళ్యాణదుర్గం నియోజకవర్గ అభివృద్ధి నా బుజ స్కందాలపై పెట్టారని, అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని పార్టీలకు అతీతంగా ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే నా ముఖ్య లక్షమని ఎమ్మెల్యే అన్నారు. ఎంతో మంది స్వచ్ఛంద సంస్థలు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అడిగిన వెంటనే స్పందించి దాదాపుగా రెండు కోట్ల 50 లక్షలు ఒక కంపెనీ యాజమాన్యం అందజేసిందని అన్నారు. పట్టణంలోని నూతన రోడ్లు ఏర్పడిన వెంటనే రోడ్లకు ఇరువైపులా నూతన లైట్లను వేయిస్తామన్నారు. నియోజకవర్గంలో కొన్ని స్కూళ్లలో గదులు లేక పిల్లలు ఇబ్బంది పడుతుంటే, కొన్ని కంపెనీలు స్కూల్ అభివృద్ధి కొరకు నిధులు అందించారన్నారు. నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రుల సహకారంతో దాదాపుగా 182 కోట్లు రూపాయల నిధులను తీసుకొస్తున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో నవోదయ స్కూల్ త్వరలో ఏర్పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వైసిపి నాయకులు విమర్శలు ఆపి, అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. అదేవిధంగాతన జీతాన్ని కూడా స్వచ్ఛంద సంస్థలకు ఇస్తున్నానని ఆయన అన్నారు. గ్రామాలలో అభివృద్ధికి తోడ్పడాలని, ఆయన పార్టీ నాయకులకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యాడ్ చైర్మన్ లక్ష్మీదేవి, వాల్మీకి డైరెక్టర్ వై పి రమేష్, మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, మండల కన్వీనర్లు, చర్మస్ వలి, ధనంజయ, టి ఆర్ తిప్పేస్వామి, పాల బండ్ల శ్రీరామ్, రామ్మోహన్ చౌదరి, మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర మహిళ దొంగల ముఠా అరెస్ట్

▸▸ మొదటి పేజీ తరువాయి

70 గ్రాముల బంగారు లాంగ్ చైన్ మరియు 50 గ్రాముల బంగారు నెక్లెస్‌ను దొంగలించారు. ఈ కేసులో స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ. 12 లక్షలు. తాజాగా ఈనెల 23తేదీన... ఈ ముఠా కళ్యాణదుర్గం బస్టాండ్‌లో ఒంటరిగా ప్రయాణిస్తున్న ఓ మహిళను అనుసరించి, ఆమెతో పాటు బస్సు ఎక్కారు. బస్సు కనేకల్ క్రాస్‌కు చేరుకున్నప్పుడు, ఆమె దిగేందుకు ప్రయత్నించగా, వారు ఆమెను అడ్డుకుని బస్సు ముందుకు వెళ్లేలా చేశారు. నిర్మానుష్యమైన ప్రదేశంలో బస్సు దిగిన తర్వాత, నిందితురాలు బృంద కత్తి చూపించి బెదిరించింది. భయాందోళన చెందిన బాధితురాలు తన హ్యాండ్‌బ్యాగ్‌లో ఉన్న బంగారు ఆభరణాల పెట్టెను వారికి ఇచ్చింది. ఈ ఘటనలో 107.5 గ్రాముల బంగారు ఆభరణాలు (లాంగ్ చైన్, గాజులు, డాలర్ చైన్, ఉంగరం, కమ్మలు) దోచుకున్నారు. ఈ సొత్తు విలువ సుమారు రూ. 11 లక్షలు. బస్సుల్లో ప్రయాణీకులను టార్గెట్ చేస్తూ బ్యాగ్ లిఫ్టింగులకు/ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో రాయదుర్గం రూరల్ సి.ఐ వెంకటరమణ, కనేకల్లు, బొమ్మనహాళ్ ఎస్సైలు నాగమధు, నబీరసూల్ మరియు పిఎస్ఐ నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బృందంగా ఏర్పడ్డారు. రాయదుర్గం రూరల్ సి.ఐ కు రాబడిన పక్కా సమాచారంతో కనేకల్లు మండలం యర్రగుంట క్రాస్ వద్ద ఈ ముఠాను ప్రత్యేక పోలీసు బృందం అరెస్టు చేసింది.

## పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

**భర్త వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న భార్య**



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో నివాసముంటున్న లింగాహిత కులానికి చెందిన శాంతి (24) వివాహిత మహిళ మంగళవారం ఆత్మహత్య చేసుకుంది. సమాచారం తెలుసుకున్న ఎస్సై నరేంద్ర కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి మాట్లాడుతూ పోలేపల్లి గ్రామానికి చెందిన శాంతి అనే యువతి మంగళవారం రాత్రి తన నివాసంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు. ఈమెను భర్త శివకుమార్ వేధింపులకు గురి చేశాడని, భర్త ఈమెను సక్రమంగా చూసుకోవడం లేదని మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. ఈమెను చికిత్స కొరకు రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు ఎస్సై నరేంద్ర కుమార్ తెలిపారు. ఈమెకు ఎనిమిది నెలల పాప ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ఎస్సై పేర్కొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** అప్పుల బాధతో వ్యక్తి బుధవారం అర్ధరాత్రి ఆత్మ హత్య చేసుకున్నాడు. రూరల్ పోలీసుల వివరాల మేరకు తాడిపత్రి మండల పరిధిలోని పులి ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన దూదేకుల హాజీవలి(35) డ్రైవర్ వృత్తిగా జీవనం సాగించేవాడు. ఇటీవలి కొత్త ఐచర్ వాహన కొనుగోలు కోసం14 లక్షలు అప్పు చేశాడు. వాహనానికి బాడుగలు రాకపోవడంతో అప్పులు చెల్లించడం ఆలస్యం కావడంతో తీవ్ర ఇబ్బందులు గురయ్యాడు. దీంతో విసిగిపోయి మనస్థాపానికి గురై తన ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబీకులు వెంటనే ప్రభుత్వ తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం తగిలించినట్లు సిఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. మృతుడి కి భార్య ముంతాజ్ బేగం,కుమారుడు రియాజ్(9),కూతురు నూరి (8) ఉన్నారు.

## ఆత్మకూరు నార్త్ స్కూల్‌ను తనిఖీ చేసిన ఎంఈఓ ఆంజనేయులు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** గురువారం ఆత్మకూరు నార్త్ ప్రభుత్వ పాఠశాలను ఎంఈఓ ఆంజనేయులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతుల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మిడ్ డే మీల్, పాఠశాల శుభ్రతను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు ఆయన పలు సూచనలు చేశారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని సూచించారు.

## రైతులకు ఉద్యాన శాఖ అందిస్తున్న రాయితీలు సద్వినియోగం చేసుకోవాలి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో ఉద్యాన శాఖ అందిస్తున్న రాయితీల గురించి కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి కృష్ణతేజ రైతులకు గురువారం వివరించారు. అందించని వివరాలు ఎమ్.ఐ.డి.హెచ్ - క్రింద నేరేడు, ఆర్.కే.వి.వై క్రింద ప్లాస్టిక్ క్రేట్స్ టమాటో అయితే ఒక రైతుకు 100బాక్సులు మరియు మామిడి కి అయితే 250బాక్సులు ( 1 హెక్టారుకి) కొని బిల్ ఇచ్చినట్లియితే 50% రాయితీ వస్తుంది, బ్యాంబు మిషన్ కార్యక్రమాల కింద వివిధ పథకాల అమలకు బడ్జెట్ కేటాయించారు. పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్మెంట్ కింద, కోల్డ్ రూమ్, కోల్డ్ స్టోరేజీ, సోలార్ డ్రయర్స్, రైపెనింగ్ ఛాంబర్స్ తదితర అన్ని రకాల పథకాల అమలుకు 40-50% రాయితీ కల్పిస్తున్నట్లు అలాగే రైతులందరూ తప్పనిసరిగా ఖరీఫ్ - ఈ పంట నమోదు చేయించుకోవాలని, చేయించుకొని ఎడల ఎటువంటి రాయితీకి, పంట నష్ట పరిహారము గాని పంట బీమా కానీ అర్హులు కారని తెలియజేశారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకో వాలని ఉద్యాన అధికారి కోరారు.

## ఋషింగమయ్య స్వామి కొండపై భాగవత పారాయణం



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రం సమీపంలోని అతి పురాతనమైన శ్రీ ఋష్యశృంగ మహర్షి కొండపై భాగవత పారాయణం గత సోమవారం నుంచి నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా భాగవత పారాయణ కర్తలు నారపురెడ్డి మాట్లాడుతూ వారం రోజులపాటు భాగవత రామాయణ పారాయణం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఆదివారం భాగవత రామాయణ పారాయణం ముగుస్తుందని శింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న స్వామివారి భక్తాదులు తరలివచ్చి ఆదివారం రోజు కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా ఆయన తెలియజేశారు. కొండపై వెలసిన ఋషింగమయ్య, పరమేశ్వరుడు, ఆంజనేయస్వామి, ఏడుగురు అక్కమ్మ గార్లను దర్శించుకోవడం తో పాటు అక్కమ్మ గారి బావిని మరియు స్వామివారి బావిని దర్శించుకొని జన్మ చరితార్థం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

## టిడిపి నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాలు వెంకటాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు రామ్మోహన్ చౌదరి గుండెపోటు రావడంతో ఆసుపత్రిలో ఆయన్ను ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం ఆస్త్రా ఆసుపత్రిలో వైద్యులతో మాట్లాడి మరుగైన చికిత్స అందించాలని బెంగళూరు వైద్యులతో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు కోరారు.

## రైతులకు ఖరీఫ్‌కు సరిపోయే యూరియా, ఎరువులు, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉంచండి : చల్లా కిషోర్ చౌదరి



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో రైతులకు పంటలకు అవసరమయ్యే యూరియా, కాంప్లెక్స్ ఎరువులు, పురుగుల మందులు కొరతతో ఇబ్బందులకు గురౌతున్నారని, ఇలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు ఎరువులు అందుబాటులో రైతు భరోసా కేంద్రాలలో ఉంచాలని, కృత్రిమంగా కొరతను సృష్టించే వారి పై కూడ చర్యలు తీసుకొని రైతులకు సౌకర్యం చేయాలనీ ప్రభుత్వానికి వినియోగదారుల సంఘము జిల్లా గౌరవఅధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి కోరారు. వినియోగదారుల సంఘ విశ్రుత స్థాయి సమావేశంలో రైతులకు వారం రోజులుగా జరుగుతున్న ఇబ్బందులు తొలగించాలని కోరారు. జర్నలిస్ట్ లింగప్రసాద్, ఓబుళరాజు, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున, సెక్రటరీ తిప్పేస్వామి, రోజ్లీ రాజేష్, మహిళా సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి పాల్గొన్నారు.

## వినాయక చవితిలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**ప్రజలతో కలిసి కోలాటం ఆడిన ఎమ్మెల్యే**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని విద్యానగర్ కాలనీవాసులు ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవాల్లో ఎమ్మెల్యే సురేంద్రబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యానగర్ కాలనీవాసుల ఏర్పాటు చేసిన వినాయకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం వినాయక చవితి సందర్భంగా మహిళలతో కలిసి కోలాటం ఆటలో ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ వైపి రమేష్, మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ రాజశేఖర్, తెలుగుదేశం పార్టీ టౌన్ కన్వీనర్ చర్మస్ వలి, మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు అన్వర్, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బోయ మల్లికార్జున అను వ్యక్తి బుధవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. పూర్తి వివరాలు ఇలా. ఓయ మల్లికార్జున తన తల్లిదండ్రుల దగ్గరకు వెళ్ళి వాళ్ళ చెల్లమ్మలతో రాఖీలు కట్టించుకుని ఇంటికి వచ్చాడని, తర్వాత మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో బోయ మల్లికార్జున తన పొలంలో ఉన్న వేపచెట్టుకు తాడుతో ఉరి వేసుకొని వేలాడుతున్నాడని మృతుని యొక్క తండ్రి ఓబులప్ప చూసి భార్యకు బంధువులకు విషయం తెలుపగా అందరు కలిసి తన పొలంలో ఉన్న చెట్టు దగ్గరికి పోయి చూడగా మృతుడు వేపచెట్టుకు తాడుతో ఉరివేసుకొని వేలాడుతున్నాడని ప్రాణంతో ఉన్నాడేమో అని కిందికి దింపి చూడగా అప్పటికే మృతి చెందడం జరిగిందన్నారు. మృతుడు చాలా రోజుల నుంచి తాగుడుకు అలవాటు ఉందని అంతే కాకుండా మృతుడికి కడుపునొప్పి ఉందని ఈ మధ్యకాలంలో అపెండెన్స్ ఆపరేషన్ కూడా చేయించినారని డాక్టర్ మద్యం సేవించవద్దని చెప్పినప్పటికీ కూడా వినకుండా ఉరివేసుకొని చనిపోయినాడని, ఈ విషయంపై మృతుని భార్య లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాంభూపాల్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## గణనాధుని ఆశీస్సులతో తాడిపత్రి ప్రజలు సుభిక్షంగా ఉండాలి..

### మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** గణనాధుని దివ్య ఆశీస్సులతో తాడిపత్రి ప్రజలంతా సుఖ సంతోషాలతో, తాడిపత్రి సుభిక్షంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఆయన తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారి శాలలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే పట్టణంలోని పలుచోట్ల గణేష్ మండపాల వద్దకు వెళ్లి విఘ్నేశ్వరుని దర్శించుకున్నారు.

## సొంత నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు

### - ఎమ్మెల్యే సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలో తన సొంత నిధులతో నియోజక వర్గంలో చాల అభివృద్ధి పనులు చేస్తున్నా రు. కానీ కొంత మంది ఎమ్మెల్యేని విమర్శించేది ఒక పనిగా పెట్టుకొని ఆనంద పడే కొందరు, రాజకీయ నిరుద్యోగులు ఒకటి గమనించాలి. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అయినప్పటి నుంచి రౌడీ ఇజం, అనే అలజడి లేకుండా రౌడీలను, గుండాలను, కబ్జా దారులను అణిచి వేశారు. గత ప్రభుత్వం హయంలో ఎక్కడ చుసిన పేదల ఇంటి స్థలాలను అమ్ముకొని సొమ్ము చేసుకున్న సంగతి మరిచారు. కళ్యాణదుర్గం ప్రజలకు స్వచ్ఛ, ప్రశాంతను ప్రసాదించి గొడవలు లేని నియోజక వర్గంగా మార్చిన ఘనత ఎవరికైనా ఉంది అంటే అది మన ఎమ్మెల్యే కే దక్కుతుంది.

## కోనంపల్లి పాఠశాలకు క్రీడా సామగ్రి పంపిణీ చేసిన పూర్వ విద్యార్థి స్వరూప



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోనంపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నందు పూర్వ విద్యార్థి కె స్వరూప తండ్రి రాందాస్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యాయ బృందం మరియు ఎస్ ఎం సి చైర్మన్ వన్నూరు స్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు 10 సెటిల్ బ్యాట్స్, కాక్స్ మరియు నెట్ వంటి క్రీడా సామాగ్రి పంపిణీ గురువారం పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తరపున స్వరూపకు ధన్యవాదాలు తెలియజేశారు. పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం సంతోషదాయకమని, ముమ్ముందు పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో మరింత భాగస్వామ్యం వహించాలని వారిని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. క్రీడా సామాగ్రి దాత స్వరూప మాట్లాడుతూ మొదటి విడతగా విద్యార్థులకు షటిల్ బ్యాట్స్ అందించడం జరిగింది. ముమ్ముందు మరిన్ని క్రీడా వస్తువులు పంపిణీ చేయుటకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ నాయక్, సామాగ్రి దాత స్వరూప, రాందాస్ రెడ్డి, ఎస్.ఎం.సి చైర్మన్ వన్నూరు స్వామి, ఉపాధ్యాయులు సూర్యనారాయణ, శివకుమార్, సాయి ప్రసాద్, సరస్వతి, బ్రహ్మానంద రెడ్డి, చంద్రకళ, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా వినాయకచవితి


### వివిధ ఆకృతుల్లో కొలువుదీరిన అదికేవుడు

### దశభుజగణపతికి పోటెత్తిన భక్తులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** భాద్రపద చవితి సందర్భంగా పట్టణంతో పాటు నియోజకవర్గంలో బుధవారం వినాయకచవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా దేశంలో ఎక్కడా లేని విధంగా 15 అడుగులు ఎత్తు, 12 అడుగుల వెడెల్పుతో ఏకశిలా విగ్రహంలో 14వ శతాబ్దంలో వెలిసి, రాయదుర్గం పట్టణంలో ప్రసిద్ధి చెందిన దశభుజ మహాగణపతి ఆలయంలో కొలువు దీరిన దశభుజ వినాయకుడికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు అశేషంగా తరలివచ్చి పూజలు జరిపారు. అలాగే పట్టణంలోని వివిధ వాడల్లో మండపాలను విద్యుత్ దీపాలతో అలంకరించి, ఆదిదేవుడైన గణనాథులను ఆయా వినాయక కమిటీల నిర్వాహకులు కొలువు దీర్చారు. పట్టణ ప్రజలు సాయంత్రం వేళ కుటుంబసభ్యులతో తరలి వచ్చి వినాయకవిగ్రహాలను చూసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిం చారు. రెండో రోజు గురువారం డ్రైవర్స్ కాలనీ, వినాయక సర్కిల్, తేరు బజార్, గంగమ్మ బావి, కోదండరామస్వామి దేవాలయం, నీలకంతేశ్వరస్వామి దేవాలయం, మార్కండేయస్వామి దేవాలయం, వరలక్ష్మి వీధి, తారాజిన్నా వెనుక భాగాన, బళ్ళారిరోడ్డు, ఓబుళాచారిరోడ్డు, పోస్ట్ అఫీస్ వద్ద, నేతాజి రోడ్డులో ఏర్పాటు చేసిన విగ్రహాలను భక్తమండలి సభ్యులు ఆకట్టుకునేవిధంగా అలంకరించారు. గురువారం రాత్రి కూడా భక్తులు వివిధ ఆకృతుల్లో కొలువుదీరిన గణనాథులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ కమిటీల సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. మంటపాల వద్ద నాటికలు, సాంస్కృతిక మరియు భజన కార్యక్రమాలు నిర్వహించారు.









## ఘనంగా టీమ్ కాళీ గణపతి సేన ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం ఆదిమూర్తి నగర్ సరోజిని రోడ్డు లో టీం ఖాళీ గణపతి సేన ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. నిర్వాహకులు సునీల్ మాధవ్ దాదా గణ చంద్రమౌళి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి ప్రతిమ అందర్నీ ఆకట్టుకుంటుంది. ఐదు రోజులపాటు జరిగే ఈ వేడుకలలో భక్తులకు అన్ని వసతులు కల్పిస్తున్నారు.

## వాడవాడలా వెలిసిన బొజ్జ గణపయ్యలు

### భక్తిశ్రద్ధలతో వినాయకునికి ప్రత్యేక పూజలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** వినాయక చవితి పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో వినాయక దేవాలయం నందు బుధవారం ఉదయం నుండి శ్రీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారి పూజ కార్యక్రమాలలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. వినాయక చవితి సందర్భంగా అన్ని గ్రామాల లోని కాలనీలో పెద్దలు యువకుల సైతం వినాయకుని విగ్రహాలను కూర్చోబెట్టి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని వినాయకుని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వీధుల్లో ఉంచిన వినాయక విగ్రహాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనము కల్పించారు. కొలువుదీరిన గణపయ్యలు పలువురిని ఆకట్టుకున్నాయి. వచ్చిన వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. చివరి రోజైన శుక్రవారం సాయంత్రం వీధులలో ఉంచిన వినాయక విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన ట్రా క్టర్లలో ఉంచి పురవీధుల గుండా ఊరేగిస్తూ డ్రమ్స్ వాయిస్తూ బాణాసంచాలు పేలుస్తూ యువకుల సైతం కేరింతలు కొడుతూ ఊరేగింపుగా వెళుతూ మంగోటి చెరువులో నిమజ్జనం నిర్వహిస్తారు. అలాగే శుక్రవారం మధ్యాహ్నం వినాయక దేవాలయం నందు స్వామివారి లడ్డుప్రసాదాన్ని వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాలి

### ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు శిరస్రాణం ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు... గురువారం ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడంతోపాటు , ప్రమాద బీమా, లైసెన్స్, తప్పనిసరిగా ఉండాలన్నారు.. అంతేకాకుండా గ్రామాలలో నేర నియంత్రణల పట్ల ప్రజల అప్రమత్తత అవసరమన్నారు.. పలు గ్రామాలలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరాదని మద్యం బాబులకు హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు అతివేగంతో వెళ్తున్నప్పుడు శిరస్త్రాణం అనేది ధరించడంతో మీ విలువైన ప్రాణాలు కాపాడుకోవచ్చని ఎస్ఐ సూచించారు.

## సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి

### ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేసిన సామాజిక కార్యకర్త చింత గింజల కేశవ

### అర్బన్ సిఐ మహానంది, ఎస్సై జనార్ధన్ నాయుడు ప్రశంసలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుంచి రక్షణ పొంది, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది, ఎస్సై జనార్ధన్ నాయుడు తెలిపారు. పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త చింత గింజల కేశవ స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఉచితంగా హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా సీఐ మహానంది, ఎస్సై జనార్ధన్ నాయుడు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సామాజిక కార్యకర్త చింత గింజల కేశవ తన సొంత ఖర్చులు వెచ్చించి తెచ్చిన 12 హెల్మెట్లను పోలీసుల ఆధ్వర్యంలో సిబ్బందితో పాటు స్థానికులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మహానంది ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణ పట్ల అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వలన రహదారి ప్రమాదాల్లో తలకు తీవ్రమైన గాయాలై గోల్డెన్ అవర్స్ లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నట్లు చెప్పారు. జాతీయ రహదారిపై రోడ్డు నియంత్రణ నిబంధనలు పాటించాలన్నారు. వాహనదా రులు ప్రతి ఒక్కరు లైసెన్సు కలిగి ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. అతివేగం ప్రమాదకర మని, దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉందన్నారు. ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేసిన చింత గింజల కేశవను సీఐ మహానంది, ఎస్ఐ జనార్ధన్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో చింత గింజల సాయి శ్రీ, సునీత, పాల్తూరు ఎస్సై మురహరి, ఏఎస్ఐ గురికాల శివప్రసాద్, చంద్రమోహన్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రీసర్వే పనులు వేగవంతంగా చేపట్టాలి

**- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: రీసర్వే పనులు వేగవంతంగా, పారదర్శకంగా, నిర్దేశిత సమయంలో చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. గురువారం రీసర్వే కార్యక్రమంలో భాగంగా అనంతపురం మండలం మనీలా గ్రామంలో గ్రామ సరిహద్దు రాయిని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఇందులోభాగంగా మనీలా గ్రామ సరిహద్దు ఏ విధంగా నిర్ణయిస్తున్నారని అక్కడున్న రీసర్వే డిప్యూటీ తహసీల్దార్, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకుని, సర్వే ఏ విధంగా జరుగుతుందో పరిశీలన చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వేకి సంబంధించి గ్రామ సర్వే టీమ్ లు ప్రతిరోజు సర్వే సంబంధిత పనులకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీఓ కేశవ నాయుడు, తహసీల్దార్ మోహన్‌రావు, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్, మండల సర్వేయర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక రక్షణ దళం కార్యాలయం ఏర్పాటు కోసం స్థల పరిశీలన



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం గ్రామీణ మండలంలోని ఉప్పరపల్లి గ్రామం సర్వే నెంబర్ 19-8 లోని 2.50 ఎకరాల భూమిని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం కార్యాలయ ఆఫీస్ బిల్డింగ్, చిన్న శిక్షణ కేంద్రం నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించేందుకు ప్రతిపాదించిన భూమిని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పరిశీలన చేశారు. గురువారం ఉప్పరపల్లి వద్ద ప్రతిపాదించిన సదరు భూమిని జెసి పరిశీలించి అన్ని వివరాలను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, తహసీల్దార్ మోహన్ కుమార్, సర్వేయర్ రఘు, ఆర్ఐ , సిబ్బంది పాల్గొన్నారు.

## 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి సన్నద్ధం కావాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి**



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పథకం కింద సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ల పంపిణీ చేసేందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి సంబంధించిన మరియు సివిల్ సప్లయిస్ సన్నద్ధతపై డిఆర్డీఏ పిడి శైలజ, ఎల్డిఎం, జడ్పి సిఈఓ, డిఎస్ఓ, ఆర్డీఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకు నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఏపిఎంలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద సెప్టెంబర్ 1వ తేదీన తేదీన ఉదయం 7 గంటలకే పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం 30వ తేదీకల్లా బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రా చేసుకోవాలన్నారు. ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి పెన్షన్ల పంపిణీ చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఒకటో తేదీన ఎఫ్.పి షాపుల ద్వారా రేషన్ పంపిణీ చేసేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

## జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్‌గా సజ్జా రెడ్డి నియామకం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా కిసాన్ సెల్ కాంగ్రెస్ చైర్మన్ గా పెనుగొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలానికి చెందిన గెజ్జులయ్య సజ్జారెడ్డిని నియామకం అయిన సందర్భంగా హిందూపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం డిసిసి అధ్యక్షులు యంయచ్ ఇనాయతుల్లా సమక్షంలో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం డిసిసి అధ్యక్షులు యంయచ్ ఇనాయతుల్లాకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లా చైర్మన్ సజ్జారెడ్డి మాట్లాడుతూ ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవడానికి డిసిసి అధ్యక్షులు యంయచ్ ఇనాయతుల్లా నాయకత్వంలో జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలానికి, నియోజకవర్గానికి తిరిగి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ గా నియమించి నాపై నమ్మకం ఉంచిన రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానంకు డిసిసి అధ్యక్షులు శ్రీ యంయచ్ ఇనాయతుల్లా కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**- మంత్రి సత్య కుమార్ యాదవ్**



**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వినాయక చవితి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ, ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గ కుటుంబ సభ్యులందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ బుధవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన లంబోదరుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ధర్మవరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న వినాయక మండపాలను సందర్శించారు. దిమ్మల సెంటర్‌లోని మిత్ర బృందం వినాయక ఉత్సవ కమిటీ, బి.ఎస్.ఆర్ గర్ల్స్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుడు, మారుతీ నగర్ వినాయక ఉత్సవ కమిటీ, కొత్తపేట గీతా మందిరంలోని శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్, 39వ వార్డ్ రాంనగర్లోని రాయల్ రాకర్స్ గణేష్ ఉత్సవ కమిటీ, 23వ వార్డ్ యాదవ్ స్ట్రీట్లోని మిత్ర బృందం వినాయక ఉత్సవ కమిటీ, 22వ వార్డ్ సాయినగర్లోని ఛత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ మరియు ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాలను కూడా సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయక చవితి పండుగ మన భారతీయ సాంప్రదాయాల మహత్తును చాటే పవిత్ర ఉత్సవమని పేర్కొన్నారు. పూజా కార్యక్రమాలను పవిత్రంగా నిర్వహించాలనీ, నిమజ్జనాల రోజున ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదే విధంగా, ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన "సూపర్ సిక్స్" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మెగా డీఎస్సీ ద్వారా 16,000 ఉద్యోగాలు కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన మంత్రి, ఈ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జనం



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా వినాయక చవితి పండుగను అత్యంత వైభోపేతంగా జరుపుకొని . మండల వ్యాప్తంగా గణనాథుని మండపాలు వెలసాయి.బుధవారం వినాయక చవితి పండుగను భక్తి శ్రద్ధ లతో జరుపుకొని.గురువారం పేట ఉమామహేశ్వర శివాలయంలో వెలసిన వినాయక నిమజ్జనం జరిగింది. గ్రామంలోప్రధాన పుర విధులు గుండా మేళ తాళాలతో గణేష్ మహారాజ్ కి జై అంటూ, సాంప్రదాయ బద్ధంగా నిమజ్జనం చేపట్టారు. మిగిలిన పలుచోట్ల నేడు నిమజ్జనం చేయడం జరుగుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వినాయక పర్వదినన ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## సులభతర సేవలను చేరువ చేయుటలో

# పారిశ్రామికవేత్తలు పాల్గొనాలి..

**- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**




పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో వివిధ పారిశ్రామిక వేత్తలు సులభతర వాణిజ్యము అందుకు సంబంధించిన సేవలను చేరువ (అవుట్ రిచ్ ) చేయుటలో అందరూ ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో బిజినెస్ రి ఫామ్ యాక్షన్ ప్లాన్ (బి ఆర్ ఏ పి), 2024 పై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వము పరిశ్రమల ప్రోత్సాహానికై సులభతర వాణిజ్యము సత్వర సేవలను అమలు చేస్తోందని పారిశ్రామికవేత్తలకు, అధికారులకు తెలిపారు. పరిశ్రమలకు సంబంధించిన అన్ని అనుమతులు,సేవలు చేరువ చేయుటలో రాష్ట్ర ప్రభుత్వం భారతదేశంలోనే నంబర్ వన్ (మొదటి స్థానం లో) గత కొద్ది సంవత్సరాలుగా ర్యాంకు దక్కించుకున్నదన్నారు. అప్పుడు సవరణలు చేస్తూ సులభతర వాణిజ్యము మరియు సత్వర వాణిజ్యముగా రాష్ట్ర ప్రభుత్వము విధానాలను అమలు చేస్తోందన్నారు. బిజినెస్ రి ఫామ్ యాక్షన్ ప్లాన్ (బి ఆర్ ఏ పి),2024 భారత ప్రభుత్వము 2024-25 సంవత్సరానికి గాను పరిశ్రమల సేవలకు సంబంధించిన సులభతర వాణిజ్యము గురించి పారిశ్రామిక వేత్తల నుంచి స్పందన కోరినదని దీనిలో పారిశ్రామికవేత్తలు అందరూ అందుబాటులో ఉండి వారికి తమ అనుభవాన్ని ఫోన్ సంభాషణ ద్వారా తెలియజేయాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం నాగరాజా, కేపిఎంజి అసిస్టెంట్ మేనేజర్ రవితేజ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రూ. 20 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



కదిరి, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కదిరి నియోజకవర్గంలోని 29 మందికి రూ. 20 లక్షలు చెక్కులను గురువారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పట్టణంలోని ఆర్ అండ్‌బి బంగ్లా నందు పంపిణీ చేశారు. సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ కదిరి నియోజకవర్గం లోని 29 మందికి గతంలో ఆరోగ్య రీత్యా ఇబ్బంది పడుతూ ఆసుపత్రి లలో ఖర్చు పెట్టుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ. 6వేలు, శాశ్వత వికలాంగులకు రూ.15 పింఛన్ల మంజూరు చేయడం జరుగు తోందని తెలిపారు. అలాగే ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పేరుతో 13000 చొప్పున తల్లి ఖాతాలో జమ చేయడం జరుగు తోందని, అలాగే మహిళలకు శ్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. వైఎస్ఆర్సిపి నాయకులు పింఛన్లు కట్ చేస్తున్నారని విష ప్రచారం చేస్తున్నారని ఇది వాస్తవం కాదన్నారు. గత వైసిపి హయాంలో బోగస్ సర్టిఫికెట్లు సృష్టించు కుని పింఛన్లు పొందుతున్నారని, బోగస్ పింఛన్లపై వెరిఫికేషన్ చేశారని ఏ ఒక్కరి పింఛన్లు తొలగించలేదని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుం దని ఎమ్మెల్యే తెలి యజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనే కూటమి లక్ష్యం

**స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి**
**- కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ధర్మవరం కు రూ.113 కోట్ల రుణాల మంజూరు**
**- మంత్రి సత్యకుమార్ యాదవ్**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, సత్యకుమార్ యాదవ్ ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) టీమ్‌తో సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్కుమార్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు, సీ ఓ లు, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలనలో స్వయం సహాయక సంఘాలకు అన్యాయం జరిగిందని, అప్పటి పాలకులు సరైన దృష్టి పెట్టకపోవడం వల్ల అభివృద్ధి కుంటుపడిందని గుర్తు చేశారు. అయితే, ప్రస్తుత కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ధర్మవరం పట్టణంలోని స్వయం సహాయక సంఘాలకు రూ.113 కోట్ల భారీ రుణాలు మంజూరు చేయడం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనకు కొత్త దారులు తెరవబడ్డాయని తెలిపారు. సమావేశంలో ధర్మవరం పట్టణంలోని 2,488 స్వయం సహాయక సంఘాల స్థితిగతులపై సమీక్ష చేపట్టారు. వీటిలో 25,404 మంది సభ్యులు ఉన్నారని, కులవారీగా పరిశీలిస్తే బీసీ సంఘాలు 1,765 %-% 17,967 సభ్యులు, ఓసీ సంఘాలు 305 %-% 3,137 సభ్యులు, ఎస్సీ సంఘాలు 96 %-% 979 సభ్యులు, ఎస్టీ సంఘాలు 33, 344 సభ్యులు, ఇతర వర్గాలు 289- 2,977 సభ్యులు ఉన్నారని వివరించారు. గ్రేడింగ్ ప్రకారం 2,280 సంఘాలు ఏ గ్రేడ్, 177 సంఘాలు బీ గ్రేడ్, 10 సంఘాలు సీ గ్రేడ్, 21 సంఘాలు డీ గ్రేడ్ కింద ఉన్నాయని వెల్లడించారు. మంత్రి బ్యాంకు రుణాల పురోగతిని కూడా సమీక్షించారు. 2019-20 నుంచి ఇప్పటివరకు ధర్మవరం పట్టణంలోని సంఘాలకు మొత్తం రూ.325.47 కోట్ల రుణాలు మంజూరు కాగా, వాటిలో 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే సుమారు రూ.113 కోట్లు అందించడమే ప్రత్యేకత అని అన్నారు. సంఘాలు సమయానికి రుణాలను తిరిగి చెల్లించేందుకు కృషి చేయాలని, రికవరీ రేటును పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తృప్తి కాంటీన్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల పురోగతిని కూడా మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ మెప్మా పద్మావతి, టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ విజయభాస్కర్, సి.ఎం.ఎం లక్ష్మీనారాయణ, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎన్టీఆర్, పరిటాల
# రవీంద్రుడి విగ్రహ ఆవిష్కరణ..

**విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత ,శ్రీరామ్**
**రండి తరలి రండి పరిటాల రవీంద్ర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం...**
**రామగిరి అంతా పసుపుమయం.**



**రామగిరి మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేద, బడుగు, బలహీన వర్గాలకు నేను న్నానని అండగా నిలిచి భూస్వాముల దౌర్జన్యాలను ఎదిరించి తన ప్రాణాలను సైతం తెలుగుదేశంపార్టీ కోసం,కార్యకర్తల కోసం తృణప్రాయంగా అర్పించిన పరిటాల రవీంద్ర గారి జయంతి సందర్భంగా,ఈనెల 29 అనగా శుక్రవారం ఉదయం 9 గంటలకు రామగిరి మండల కేంద్రంలో ఎన్టీ రామారావు మరియు పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాల ఆవిష్కరణ జరుగుతుంది అని రామగిరి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. అనంతరం రామగిరిలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. కావున ఈ కార్యక్రమమును జయప్రదం చేయుటకు, తెలుగుదేశంపార్టీ అభిమానులు,కుటుంబ సభ్యులు పరిటాల కుటుంబ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావలసిందిగా కోరుచున్నాము అని వారు పిలుపునిచ్చారు. అలాగే గురువారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పరిటాల శ్రీరామ్ విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. మెగా రక్తదాన శిబిరము ఉచిత వైద్య శిబిరము మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించం

**- మంత్రి సవిత**



**రొద్దం, మేజర్ న్యూస్ :** అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించే ప్రసక్తే లేదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత స్పష్టం చేశారు. దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తున్నారంటూ వైసిపి అనవసర రాద్ధాంతం చేస్తుందని మండిపడ్డారు. గురువారం మండలంలోని పెద్దమంతూరు పంచాయతీ పి రొప్పాల గ్రామంలో రూ. 2కోట్లతో పీహెచ్సీ భవన నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. అదే గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల మన్ను పొందేలా పాలన సాగిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే మంట పాలకు ఉచిత విద్యుత్ అందజేస్తామన్నారు. ప్రజాభీష్ట మేరకు సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు. అంతేకాకుండా ప్రతి పంచాయతీలోనూ ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. త్వరలో కందుకూరపల్లి నుంచి చిన్న కూడపల్లి రహదారి భూమి పూజ చేయన్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మాధవ నాయుడు, ఈ చిన్నప్పయ్య, మండల కన్వీనర్ నరహరి, సింగల్ విండో అధ్యక్షుడు వీరాంజనేయులు, రామచంద్ర, చంద్రమౌళి, వెంకట్రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసిలు చంద్రశేఖర్, చెన్నకేశవులు, అక్బర్ పంచాయతీ కన్వీనర్ చిరంజీవి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పసుపు జెండా మా ప్రగతికి కొండంత అండ..



**టిడిపి సీనియర్ నాయకుడు గుర్రం శ్రీనివాసులు**

**రామగిరి మేజర్ న్యూస్:** పసుపు జెండా మా ప్రగతికి కొండంత అండ అని రామగిరి టిడిపి సీనియర్ నాయకుడు గుర్రం శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా నేడు రామగిరి కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో నందమూరి తారక రామారావు, పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాలను ఆవిష్కరించడం జరుగుతుంది. ఈ సందర్భంగా రామగిరి మండల కేంద్రమంతా టిడిపి నాయకులు ఉత్సాహంతో పసుపు జెండాలను అలంకరించారు. తమ నాయకుడు బలహీన వర్గాల కోసం చాలా కృషి చేశాడని ఆయన జయంతి సందర్భంగా ఇవే మా నివాళులు అని వారు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, పూజారి అక్కులప్ప, పేరూరు సుబ్బు, మనోహర్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉంది

**- ధర్మవరం ఏపీయూడబ్ల్యూజే తరపున రూ. 25000 అందించడం ఆనందకరం.**
**- నా వంతు సహాయంగా మరో రూ.25000 అందిస్తున్నా**
**- జర్నలిస్టుల కోసం త్వరలో మెగా హెల్త్ క్యాంపు.**
**- మంత్రి సత్య కుమార్ యాదవ్.**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఏపీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య, డి. బాబు ఆధ్వర్యంలో ధర్మవరం ఏపీయూడబ్ల్యూజే రెవెన్యూ డివిజన్ కమిటీ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను ఎన్డీఏ కార్యాలయంలో కలిశారు. హిందూపురం డివిజన్ ఏపీయుడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి రాజగోపాల్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో ధర్మవరం ఏపీయుడబ్ల్యూజే కమిటీ సహకారంతో ఏర్పాటుచేసిన రూ.25000 మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతులమీదుగా అందజేశారు. అనంతరం రాజగోపాల్ అనారోగ్య పరిస్థితిని తెలుసుకొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్ చలించిపోయారు. వెంటనే తమ వంతు సహాయంగా మరో రూ.25000 ఆర్థిక సహాయం అందచేశారు. ఈసందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కట్టుబడి ఉన్నారని ఆయన పేర్కొన్నారు. అర్హులైన పాత్రికేయులందరికీ ఇంటి పట్టాలు అంద జేయడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. పాత్రికేయులకు అక్రిడేషన్ , ఇంటిస్టలపై స్వయంగా ముఖ్యమంత్రి తరుచూ తమతో చర్చిస్తున్నారన్నారు. మీ పైన ముఖ్యమంత్రికి ఉన్న సానుకూల దృక్పథానికి నిదర్శనమన్నారు. రైల్వేలో 50శాతం సబ్సిడీతో పాస్ సౌకర్యం కల్పించడానికి మంత్రితో చర్చించగా సానుకూలంగా స్పందించారన్నారు. త్వరలో మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జీ.వి నారాయణ, ధర్మవరం రెవెన్యూ డివిజన్ అధ్యక్షులు జానపాటి మోహన్, సీనియర్ నాయకులు భుజంగరావు జిల్లా ఉపాధ్యక్షులు జయనందన్ రెడ్డి, రమేష్ నాయుడు ధర్మవరం ఉపాధ్యక్షులు గోల్డ్ ప్రసాద్, విశాలాంధ్ర రాఘవ, చింతా రమణ, జిల్లా నాయకులు జయశంకర్,కళ్యాణ్, పామాల నాగేంద్ర, ఓబులపతి, హిందూపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు, ఏపీయూడబ్ల్యూజే డివిజన్ యూనియన్ అధ్యక్షులు చింతా నాగేంద్ర, జిల్లా నాయకులు విశాలాంధ్ర రంగనాథ్ తదితరులు పేర్కొన్నారు.

## వైద్య సిబ్బందిపై
# దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**-వైద్యాధికారి శివకృష్ణ**



**రాప్తాడు మేజర్ న్యూస్:** కదిరి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం రాత్రి వైద్య సిబ్బందిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారి శివకృష్ణ డిమాండ్ చేశారు . గురువారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారి శివకృష్ణ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది కదిరిలో వైద్య సిబ్బందిపై జరిగిన దాడిని నిరసిస్తూ నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా వైద్యాధికారి శివకృష్ణ మాట్లాడుతూ కదిరిలో ప్రభుత్వ వైద్యశాలలో గుర్తుతెలియని వ్యక్తులు రెండు గ్రూపులుగా దాడులు చేసుకొని విధులలో ఉన్న వైద్యులపై వైద్య సిబ్బందిపై దాడి చేశారని ఈ దాడులలో వైద్య సిబ్బంది గాయపడ్డారని ఈ దాడికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ఇలాంటి పరిణామాలు మరెక్కడ పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు దాడి చేసిన వారిని శిక్షించేంతవరకు వైద్య సిబ్బంది పోరాటాలు చేస్తూ ఉంటారని తెలిపారు . ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీధర్ ,నరసింహారావు, మూర్తి , లక్ష్మీ , అరుణ, దేవయాని ,రాజేశ్వరి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి రాయల చెరువు గ్రామం లయన్స్ క్లబ్ కార్యాలయ ఆవరణ యందు గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు లక్ష్మీనారాయణ శెట్టి మాట్లాడుతూఈ మెగా వైద్య శిబిరానికి దాదాపుగా 60మంది పాల్గొన్నట్లు అందులో 20మంది ఆపరేషన్లకు ఎంపికైన వారిని ఉచితముగా బస్సులో బెంగళూరు తీసుకువెళ్లి తిరిగి గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతుందన్నారు. శంకర కంటి ఆసుపత్రి వైద్య బృందం సభ్యులు శివ, మనోహర్, రేవతి లను ప్రత్యేకంగా అభినందించారు. ఉచిత అన్నదానం హోటల్ నాగేంద్ర ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రామనాథ్, ట్రెజరర్ అల్లా ప్రకాష్, రవి ప్రసాద్, సత్యనారాయణ, ఇస్మాయిల్ , జయరామి రెడ్డి, జయప్రకాష్ నాయుడు, రవికుమార్ రెడ్డి, సూర్యనారాయణ మురళీకృష్ణ, శేష నంద రెడ్డి రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : శ్రీ సీతారాముల ఆల య నిర్మాణ అభివృద్ధి పనులకై మండ ల కేంద్రానికి చెందిన వాదనపల్లి మస్తాన్ సాబ్ కుమారుడు వాదులపల్లి సుబ హాన్. మస్తాన్ బి (టీచర్ లు) తమ వంతు సేవగా లక్ష రూపాయలు విరా ళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అంద జేశారు. దాత సుభహాన్ టీచర్ ను ఆలయ కమిటీ వారు ఘనంగా సన్మానిం చారు. గ్రామస్తులు మాట్లాడుతూ, గత 25 సంవత్సరాల నుండి సేవ కార్యక్ర మాలు కొనసాగిస్తూ అనేకమంది జీవితాల్లో వెలుగు నింపిన గొప్ప వ్యక్తి వాదనపల్లి సుభహాన్ టీచర్ అని వక్తులు కొనియాడారు. పదుచూరి నగేష్ కుమార్, బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, మురళి, కెసి వెంకట నారాయణ, ముక్కు రామంజి, తదితరులు పాల్గొన్నారు.

## పండుగ రోజు పస్తులు ఉండకూడదని అన్నదానం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : వినాయక చవితి పండుగ సందర్భంగా గురువారం స్థానిక బస్ షెల్టర్ వద్ద దాత మాధవరెడ్డి ఆధ్వ ర్యంలో వందలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ పేదలు, పనులు నిమిత్తం వచ్చిన ప్రజలు, ప్రయా ణికులు, పనుల కోసం వచ్చిన కూలీలు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నా రులు వినాయక చవితి పండగ రోజున పస్తులు ఉండకూ డదని ఆలోచనతో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సాయం సమాజానికి అందిం చాలని ఆర్డిటి ఎటిఎం కృష్ణ. ఎం ఈ ఓ రమణప్ప తెలిపారు. ఈ సందర్భంగా మాధ వరెడ్డిని అభినందిం చారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్ విద్యార్థులకు డైరీలు పంపిణీ



పరిగి మేజర్ న్యూస్: రాష్ట్రమంత్రి, ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సవితమ్మ ఆదేశాల మేరకు గురువారం పరిగి మండలంలో కోడిగేనహళ్లి, పరిగి ,ధనాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు డైరీలు మండల కన్వీనర్ ఎస్ఎన్ గోవింద్ రెడ్డి ఫైవ్ మేన్ కమిటీ సభ్యులు కాపు సేట్ల సంజీవరాయప్ప సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు ఉపాధ్యాలు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు



నల్లచెరువు, మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా వినాయక చవితి వేడు కలను బుధవారం ప్రజలు ఘనంగా జరుపుకు న్నారు. ప్రతి గ్రామంలో ప్రత్యేక మండపాలలో పెద్ద పెద్ద వినాయక ప్రతి మలు కొలువు తీర్చి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మొదటి పండుగగా భావించే వినాయక చవితి సందర్భంగా దుకా ణాలు కిటకిట లాడాయి. ప్రతి ఒక్కరు మంచి జరగా లని, ప్రజలు సుఖ సంతోషాలతో గడపా లని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించారు.

## మల్లిరెడ్డిపల్లిలో బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మల్లిరెడ్డిపల్లి గ్రామం లో బాబు షూరిటీ.. మోసంగ్యారెంటీ కార్య క్రమం మండల కన్వీ నర్ అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గురు వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్త యినా సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తున్నారని ఆరో పించారు. వికలాంగుల కు నోటీసులు పంప డం వల్ల వారు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని, గాండ్లపెంట మండ లంలో ఓ వికలాం గుడు ఆత్మహ త్యాయత్నం చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఈ కార్య క్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు రెడ్డిశేఖర్ రెడ్డి,సర్పంచ్ శైలజ, శివశంకర్, ఎంపీటీసీ శ్రీనివాసులు, అమూ ల్య నాథ్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నీలరెడ్డి, రాజా రెడ్డి, నారాయణ స్వామి, వెంకట రమణారెడ్డి, శీను నాయక్ , హైదరవలి, అక్బర్, భూషణ, మునియప్ప, ముని రాజు, శంకర, నాగేష్, శివ,రెడ్డప్ప, మహేష్ బాబు,శ్రీనివాసులు ,వెంకటేశు ,శంకర, కోట పల్లి సర్పంచ్ రామచంద్రారెడ్డి, రెడ్డప్ప రెడ్డి, నరేష్, చలపతి, వెంకట రమణారెడ్డి, దేశాయి సంజీవరెడ్డి, హరినాథ్ రెడ్డి, కొండకమర్ల ముస్తఫా, రమణ రెడ్డి, రాజారెడ్డి, బయ్యారెడ్డి, ప్రకాష్, సూర్య నారాయణ, రెడ్డిపీరా, ఇక్బాల్, తాహిర్, సాబీర్, పూల శంకర, మురళి, హరినాథ్, ఎమ్మార్పీఎస్ శంకర, అబ్దుల్లా, బొంతలపల్లి నరసింహులు, వెంకటరమణ రెడ్డి , చలపతి, బిఎస్ నిజాం, మరాళ్ల పల్లి ఆది, రమణ , శ్రీనివాసులు, బాబ్జాన్, అమీర్, శామీర్, కొండ య్య ,రమణ నాయక్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల విస్తరణకు భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి

### – కలెక్టర్ టీఎస్ చేతన్..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: జాతీయ రహదారుల విస్తరణ కోసం చేపట్టిన భూసేకరణ, అటవీ, పర్యావరణ అభ్యంతరాలు, లీగల్ క్లియరెన్స్ ప్రక్రియలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
గురువారంస కలెక్టర్ కార్యాలయంలో జాతీయ రహదారుల విస్తరణకు భూసేకరణ, సోలార్ పార్క్ ల ఏర్పాటు తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ దేశంలో రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయన్నారు. జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రయివేటు భూములను కొనుగోలు చేసి భూములు కోల్పోయినవారికి పరిహారం కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. జాతీయ రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణం, వాటి అభివృద్ధికి అదనంగా చేపడుతున్న భూసేకరణ పనులను వేగవంతం చేయడం జరుగుతోందన్నారు. రోడ్డు విస్తరణ ప్రాజెక్టు పనులకు సంబంధించిన ప్రతిపాధనలు, అనుమతులకు సంబంధించిన ఫైళ్లను రెవెన్యూ అధికారులు వేగవంతం చేయా లన్నారు. ఈ ప్రక్రియలో ఎదురయ్యే ఫారెస్ట్, పర్యావరణ అభ్యంత రాలు, సవాళ్లు, కోర్టు కేసులు సంబందిత అంశాలను దాదాపుగా అధిగమించామన్నారు. ఇంకా పెండింగ్ లోవున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**సోలార్ ప్రోజెక్టుల ఏర్పాటు**

జిల్లాలో సోలార్ ప్రోజెక్టుల ఏర్పాటుకు భూసేకరణ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులు, తహసీల్దార్ లను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ముత్తవలకుంట, రామగిరి భూ బదిలీ ప్రతిపాదనలు ఆగస్టు 30లోపు క్లియర్ చేయాలన్నారు.మడకశిర పరిధిలో 1300 ఎకరాల ప్రతిపాదన భూమి డేటా సిద్ధంగా ఉందని, ఒక నెలలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి, ధర్మవరం ఆర్డీవోలు సువర్ణ, మహేష్, ఎస్డిసి రామసుబ్బయ్య, ఎన్ హెచ్ ప్రాజెక్టుల ప్రనిధులు, ఫారెస్ట్, భూసేకరణ, రెవెన్యూ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# భూ సంరక్షణ చట్టంపై బుక్లెట్ విడుదల



**పుట్టపర్తి రూరల్ న్యూస్ :** ప్రభుత్వం 2013 చట్టం ప్రకారం ప్రజల వద్ద నుండి భూములను బలవంతంగా తీసుకుంటున్న తరుణంలో భూ సంరక్షణ చట్టం ఏం చెబుతుందని అంశాలపై బుక్ లెట్ ను విడుదల చేసినట్లు సిపిఎం, సిఐటియు నాయకులు తెలిపారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయంలో ఈ బుక్ లెట్ను విడుదల చేశారు. రాష్ట్రంలో వివిధ రకాల అభివృద్ధి పేరుతో ఏడాదికి రెండు మూడు పంటలు పండే సారవంతమైన భూమిని సన్న చిన్న కారు రైతుల నుండి బలవంతంగా తీసుకుంటున్నారనీ అటువంటప్పుడు మనం ఏం చేయాలని తెలుసుకోవడానికి 2013 చట్టం ఉపయోగపడుతుందని వారు తెలిపారు. 2012లో భూసేకరణ నష్టపరిహారం పునరావాస పునరుపాది కల్పన చట్టం పార్లమెంట్లో ఆమోదించబడింది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రభుత్వాలు 2018 లో భూ సేకరం చట్టంలో 2,3, అధ్యాయాలను సవరణ చేసి రైతాంగానికి తీవ్రమైన ద్రోహం చేశాయి. ఈ చట్టంలో 13వ అధ్యాయాలు 114 సెక్షన్లు ఉన్నాయి. ప్రభుత్వం భూసేకరణ కోసం మన దగ్గరికి వస్తే ఏం చేయాలి? భూ రక్షణ కోసం ఈ చట్టంలో ఉన్నటు వంటి ముఖ్యమైన అంశాలను మాత్రమే ఇందులో పొందుపరచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సీ రామకృష్ణ , సిఐటియు జిల్లా కార్యదర్శి ఈ యస్ వెంకటేష్ , వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు సాకే వెంకటేష్ ,ఫిరంగి ప్రవీణ్, రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు జంగాలపల్లి పెద్దన్న ఏ హరి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలను రక్షించే మాపై దాడులు చేస్తే ఎలా వైద్యం చేయాలి

### – దాడి చేసిన వారిపై చర్యలు చేపట్టాలి

### – ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట వైద్యులు, సిబ్బంది ధర్నా

కదిరి, మేజర్ న్యూస్: ప్రజల ప్రాణాలను రక్షించే మాపైనే దాడులు చేస్తే ఎలా వైద్య సేవలు అందించాలంటూ గురువారం పట్టణంలోని కదిరి ఏరియా ఆసుపత్రి నందు వైద్యులు, సిబ్బంది ధర్నా చేపట్టారు. బుధవారం రాత్రి మున్సిపల్ పరిధిలోని కుటాగు ల్ల చెందిన వర్గాలవారు ఆస్పత్రిలో గొడవపడి తమపై దాడులు పాల్పడ్డారంటూ డాక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుం టున్నాయని, వైద్యుల పైనే దాడులకు పాల్పడితే ఎలా వైద్య సేవలు అందించాలని వాపోయారు. వైద్యు లపై దాడి చేసిన వారి ని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ధర్నాలు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హుస్సేన్, వైద్యులు మధుసూదన్, అశోక్ కుమార్, రాంప్రకాష్ రెడ్డి, హరిత, రిషిత, శ్రీనివాస్, బాబా ఫక్రుద్దీన్ తో పాటు హెడ్ నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

**హత్యాయత్నంపై కేసు నమోదు**

కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లపై దాడి ఘటనలో హత్యాయత్నం పట్టణ ఎస్ ఐ కేస్ నమోదు చేశారు. ఆస్పత్రి నందు విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారిని కృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.



## కుల మతాలకు అతీతంగా ఐక్యతగా మెలగాలి

### – నల్లమాడ సిఐ నరేందర్ రెడ్డి



అమడగూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మహ మ్మ దాబాద్ పంచా యతీ నిలువురాతి పల్లి గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా నల్లమాడ సిఐ నరేందర్ రెడ్డి గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. సీఐ మాట్లాడుతూ మనిషిగా పుట్టిన ప్రతి ఒక్కరు మానవులతో సమా నంగా భావించాలని, దేవాలయాల్లో గాని మీరు చేసే గ్రామ ప్రతి కార్యక్రమాల్లో కుల,మతాలకు అతీతంగా అందరూ కలిసి కట్టుగా ఉండాలని సూచిం చారు. వినాయకుని నిమజ్జనంలో ఆయా గ్రామ స్తులు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఓడిసి ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎస్సై ప్రదీప్ రాజ్ , హెడ్ కానిస్టేబుల్ గౌడ్, భాస్కర్, గంగాధర్, రత్నకర్, సాయి, సిబ్బంది పాల్గొన్నారు.

## సికిందర్‌ను పరామర్శించిన వైకాపా ఇంచార్జ్



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఛత్రం గ్రామ పంచాయతీ పరిధి లోని రంగాపురం గ్రామంలో గత మూడు రోజుల క్రితం భూ తగాదాల వల్ల కొంత మంది వ్యక్తులు గొడవ పడుతున్న సమయంలో ఘటనను అడ్డుకోవడానికి వెళ్లిన సికిందర్ పై కొంతమంది వ్యక్తులు దాడి చేయడంతో ఆయన గాయపడి ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స తీసుకుంటు న్నారు.. ఈ విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈరలకప్ప గురువారం ప్రభుత్వాసుపత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న సికిందర్‌ను పరామర్శించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు రంగనాథ్అ,శ్వత్తా పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించండి..



పుట్టపర్తి. మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అయిన పారిశ్రామిక రంగాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రీయల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రాత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా క్రొత్తగా పరిశ్రమల స్థాపన కై వచ్చిన అనుమతులను సమీక్షించారు.

వివిధ పరిశ్రమలకు సంబంధించి రాయితీలను మంజూరు చేయడం జరిగింది. పెట్టుబడి రాయితీ కింద 20 యూనిట్ల కు రూ. 10.6 కోట్లు, వడ్డీ రాయితీ కింద 3 యూనిట్లకు రూ.3. లక్షలు 64 వేలు మంజూరు చేశారు. జిల్లాలో ప్రపంచ బ్యాంకు వారి ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యములో ర్యాంప్ పతకము ద్వారా వివిధ అవగాహన సదస్సులను విజయవంతగా నిర్వహించడం జరిగిందని పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కలెక్టర్ కు వివరించారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, జిల్లా ఫ్యాక్టరీల అధికారి రాధాకృష్ణ, ఏపీఐఐసీ జెడ్ ఏం, విద్యుత్ శాఖ ఏఈ, ఏపీ ఎస్ఎఫ్సి బ్రాంచ్ మేనేజర్ అన్సారీ, జిల్లా కాల్యుష నివారణ అధికారి, డిపివి సమత, ఉద్యాన శాఖ డిడి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# మద్యం మత్తులో యువకుల గొడవ

## - వైద్యులు, సిబ్బందిపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి - ఎస్పీ వి.రత్న



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి ప్రభుత్వ ఆసు పత్రిలో బుధవారం రాత్రి జరిగిన సంఘ టనపై జిల్లా ఎస్పీ వి.రత్న గురువారం కదిరి ప్రభుత్వ ఆసు పత్రిని సందర్శించారు. గొడవకు గల కారణా లను పోలీసు అధికా రులతో ఆరా తీశారు. అనంతరం గొడవలు గాయపడి వార్డులో చికిత్స పొందుతున్న బాధితులతో మాట్లా డారు. గొడవకు తీసిన కారణాలను కుటుంబ సభ్యులు, గాయపడిన వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఇందులో ఎలాంటి రాజకీయం లేదని తలు మద్యం మైకం లోనే మాపై దాడి చేశారని బాధితులు వారి కుటుంబ సభ్యు లు ఎస్పీ ఎదుట తెలియజేశారు. అనం తరం ఈ సంఘటనలో గాయపడిన వైద్యులు సిబ్బందితో మాట్లాడి ఈ గొడవ జరిగిన పరిస్థితులను వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు.దీనిపై సమగ్ర విచారణ చేపట్టి ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వారికి తెలియజేశారు. కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం రాత్రి జరిగిన సంఘటన దురదృష్టకరం. ఇలాం టి సంఘటనలు పున రావృతం కాకుండా తగు చర్యలు తీసు కుంటామ న్నారు. ఇందులో రాజకీ యాలకు ఎలాంటి తావులేదు. కదిరి మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ల గ్రామానికి చెందిన ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ కారణంగానే బాధి తులు ప్రభుత్వ ఆసు పత్రికి వచ్చారు. ఆ సమయంలో కొందరు ఆసుపత్రిలో ఉన్న వైద్యులు, సిబ్బందితో పాటు సెక్యూరిటీ గార్డు పై కూడా దాడికి పాల్పడ్డారు.ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణపై రెండు కేసులు కేసు నమోదు చేయడంతో పాటు వైద్యులు, వైద్య సిబ్బందిపై దాడి చేసిన దానిపై కూడా మరో కేసు నమోదు చేశా మన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘ టనలు జరగకుండా కఠిన చర్యలు తీసు కుంటామని తెలిపారు. ఇలాంటివి జరిగి నప్పుడు ప్రజలు వెంటనే 100 కు ఫోన్ చేసి సమాచారం అందిస్తే వెంటనే పోలీసులు స్పందిం చేందుకు అవకాశం ఉంటుందన్నారు. మద్యం మత్తులో జరిగిన ఘర్షణను కొన్ని మీడియా సంస్థ ల్లో రాజకీయ గొడవ లని వచ్చిన కథనా లలో వాస్తవం లేదని ఇందులో ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేద న్నారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రి లోనే పోలీస్ అవుట్ పోస్ట్ లలో సిబ్బందిని పెంచుతామని జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ శర్మ , డి.ఎస్.పి శివ నారాయణ స్వామి, ప్రభుత్వ వైద్యులు, ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ హుస్సేన్ సిఐలు, నారాయణరెడ్డి, నిరంజన్ రెడ్డి, నాగేంద్ర, ఎస్సైలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయకుని లడ్డు రూ. 75 వేలకు

# దక్కించుకున్న డ్రైవర్ల అసోసియేషన్



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని తంగేడుకుంట గ్రామ పంచాయతీలో మద్దకవారి పల్లి గ్రామంలో వినాయక చవితి సంద ర్భంగా వినాయకుని ఏర్పాటు చేసి ఘనం గా పూజ కార్యక్రమం నిర్వహించారు. గురువారం మూడు రోజుల తర్వాత వినాయక నిమజ్జనం ముగింపు సందర్భంగా వినాయకుడి చేతిలో ఉన్న లడ్డును గ్రామ స్తులు ఆధ్వర్యంలో వేలంపాట నిర్వ హించారు. ఈ సంద ర్భంగా రూ.75 వేల కు వేలం పాటలో లడ్డును లారీ డ్రైవర్ల అసోసియేషన్ కైవసం చేసుకున్నారు. అనంతరం ఈ వినాయక నిమజ్జనం సందర్భం గా డీఎస్సీ ఫలితాలు విజయం సాధించి ఉపాధ్యాయ వృత్తికి ఎంపికైన విష్ణు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ , రమణ స్కూల్ అసి స్టెంట్ ఇంగ్లీషు , ఎం గీతా పిఈటి స్కూల్ అసిస్టెంట్ ఎస్ చంద్ర కళ ఫిజిక్స్ స్కూల్ అసిస్టెంట్ సెలవు కప్పి సన్మానించారు. గ్రామస్తులు మద్దకవారి పల్లి, గ్రామ ప్రజలు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట



# ఖబడ్దార్.. మహానంద రెడ్డి

## - ప్రకాష్ రెడ్డి గురించి మాట్లాడితే రాప్తాడు ప్రజలే తరిమి కొడతారు..

## - పరిటాల కుటుంబంతో కుమ్మక్కయింది వాస్తవం కాదా..

## - మహానంద రెడ్డి వ్యాఖ్యలకు వైసిపి నేతల కౌంటర్

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై వైసిపి బహిష్కృత నేత మహానంద రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని రాప్తాడు నియోజకవర్గం వైసీపీ నేతలు కౌంటర్ అటాక్ ఇచ్చారు. బుధవారం స్థానిక శ్రీనగర్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో హంపాపురం కేశవరెడ్డి, ఎంపీపీ జయలక్ష్మి సత్యనారాయణ రెడ్డి, వైసిపి కన్వీనర్ సాకే వెంకటేష్ జడ్పిటిసి ఆదినారాయణ, వైస్ ఎంపీపీ బోయ రామాంజనేయులు, యూత్ కన్వీనర్ విశ్వనాథరెడ్డి, ఎస్సీ సెల్ లక్ష్మన్న మాట్లాడారు. మహానంద రెడ్డి ఒంటిలో కమ్మరక్తం ప్రవహిస్తోందని, పరిటాల కుటుంబంతో హైదరాబాద్ లాడ్జిల్లో ములాఖత్ అయింది వాస్తవం కాదా.. అని ప్రశ్నించారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక పరిటాల కుటుంబం.. మహానంద రెడ్డి ని పావుగా వాడుకుంటుందన్నారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరులు నీకు ఎంత సాయం చేశారో, మేలు చేశారో మరిచిపోయి.. ఇప్పుడు వెన్నుపోటు రాజకీయాలు చేస్తునావంటూ మండిపడ్డారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోవాలని, మరోసారి పునరావృతం అయితే.. నీ బాగోతం అంతా ఆధారాలతో మీడియా ముందు ఉంచుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాప్తాడు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సురక్షిత నీరు అందక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

**రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసినా.**
**జడ్పీ స్కూల్లో విద్యార్థులకు అందరిని నీరు**
**నిధులు లేక నిరుపయోగంగా ఉన్న వాటర్ ఫిల్టర్**






**కంబదూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీటవేసిన, రాష్ట్రంలో ప్రతి ఇంటిలో విద్యావంతులు కావాలని కూటమి ప్రభుత్వం ఎన్నో నిధులు ఇచ్చిన మండల కేంద్రంలో జడ్.పి. హెచ్.ఎస్ స్కూల్లో దాదాపుగా 500మంది విద్యార్థుల కు త్రాగడానికి నీరు అందక స్కూలు సమీపంలో ఉన్న బోరు ద్వారా వస్తున్న నీళ్లను తాగి దాహం తీర్చుకుంటున్నారు. రాష్ట్రంలో వర్షాలు ఎక్కువ పడడం వలన సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపించి ఉన్న విషయం ఉన్నతాధికారులకు తెలుసు అయితే జడ్పీహెచ్ఎస్ స్కూల్లో నిధులు కొరత ఉన్నందువలన వాటర్ ఫిల్టర్ పనిచేయించలేదని విద్యార్థుల తల్లిదండ్రులు మండల అధికారి, ఉపాధ్యాయుల, పనితీరుపై మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు, కావలసిన వసతులు ఏర్పాటు చేయాల్సిన విద్యాధికారులు ఇంత నిర్లక్ష్యం వహించడం విడ్డూరంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెడ్ మాస్టర్ అమర్నాథ్ ని మేజర్ న్యూస్ వివరణ కోరగా... రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏమాత్రం నిధులు రాలేదని,

ప్రభుత్వం నుండి నిధులు వచ్చిన వెంటనే స్కూల్లో ఉన్న వాటర్ ప్లాంట్ ను రిపేర్ చేయిస్తామని అదేవిధంగా విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉందని హెడ్ మాస్టర్ మేజర్ న్యూస్ కు సమాధానం ఇచ్చారు. ఇదే విషయంపై స్కూల్ కమిటీ చైర్మన్ లు విద్యార్థులకు విద్యతో పాటు అన్ని వసతులు కల్పించాలని పలుమార్లు ఆ పాఠశాల హెడ్ మాస్టర్ దృష్టికి తీసుకెళ్లిన స్పందించలేదన్నారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులకు తగిన వసతులు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరిచారు.

# ఉత్కంఠంగా సాగుతున్న క్రికెట్ టోర్నమెంట్

**క్వార్టర్ ఫైనల్ లో తాడిపత్రి - గుత్తి హేమాహేమీ జట్లు**
**ఫలితం కొరకు సూపర్ ఓవర్ వరకు దారి తీసిన వైనం**
**మరో క్వార్టర్ ఫైనల్ లో యాడికి క్రీడాకారుడు అరుణ్ సెంచరీతో ఆకట్టుకున్న వైనం**





**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి రాయలచెరువు గ్రామం సివిఆర్ మైదానం నందు నిర్వాహకులు నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఆద్యాంతం ఉత్కంఠభరితంగా కొనసాగుతోంది. ఈ టోర్నమెంట్లో మొత్తం 64జట్లు పాల్గొనగా గురువారం యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టు, యాడికి సాయిబాబా కాలనీ జట్టుపై అద్భుతంగా ఆడి విజయం సాధించారు. ఇందులో అరుణ్ కుమార్ 107పరుగులు (7సిక్స్ లు, 12 ఫోర్లు) సాధించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యాడు. తేజస్సు నిర్ణీత 10 ఓవర్లకు 164 పరుగులు సాధించడం విశేషం. రెండవ క్వార్టర్ ఫైనల్ లో తాడిపత్రి – గుత్తి హేమా హేమీ జట్లు తలపడగా నిర్ణీత 10 ఓవర్లలో తాడిపత్రి జట్టు 139 పరుగులు చేసింది. 140 పరుగుల లక్ష్య చేధనలో బరిలోకి దిగిన గుత్తి క్రికెట్ జట్టు 139 పరుగులు చేయగా, ఫలితం కొరకు సూపర్ ఓవర్ వరకు వెళ్లడం ప్రేక్షకులను రంజింపజేసింది. అందులో తాడిపత్రి జట్టు విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా అష్రాఫ్ 79 పరుగులు సాధించారు. (11సిక్సులు) టోర్నమెంట్లో ఫైనల్ ఆదివారం జరుగుతుందని ప్రథమ బహుమతి రూ.40వేలు (కమ్మ సంఘం) ద్వితీయ బహుమతి రంగనాథ్ చౌదరి, నిహాన్ బండారు రూ.30వేలు, తృతీయ బహుమతి వాల్మీకి సంఘం రాయల చెరువు నాలుగవ బహుమతి శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్, ట్రోఫీ స్పాన్సర్ సంజీవ రాయ చారిటబుల్ ట్రస్ట్ రాయలచెరువు, నీటి స్పాన్సర్ రవి కూల్డ్రింక్స్ రాయల్ చెరువు గ్రామ పెద్దలు ప్రజల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ ఆద్యాంతం ఉత్కంఠంగా కొనసాగుతుండడం విశేషం.

## విద్యార్థితో..

# సరదాగా మంత్రి

**- గత జ్ఞాపకాలు**
**విద్యార్థులతో పంచుకున్న**
**- మంత్రి చిలిపి ప్రశ్నలతో ...**
**.నవ్వులు పూయించిన వైనం**

**శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:**



ధర్మవరం పట్టణంలోనీ ఎన్డీఏ కార్యాలయంలో పలు కార్యక్రమాల్లో బిజీ... బిజీగా పాల్గొన్న మంత్రి సత్య కుమార్. సి ఎం ఆర్ చెక్కుల పంపిణీ అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న హిందూపురం విలేఖరి కి ఆర్థిక సహాయం అందించిన తరువాత కొందరి విద్యార్థులతో కుశల ప్రశ్నలతో సరదాగా గడిపారు. విద్యార్థి బిల్లే. వరుణ్ గౌడ్ మంత్రితో ఫోటో తీయించు కోవడానికి పోటీపడగా నవ్వుతూ దగ్గరకు తీసుకొని విద్యార్థి కి సరదాగా పలు ప్రశ్నలు వేశారు. దీంతో అక్కడున్నవారంతా మంత్రి, ఆ విద్యార్థి జరిగిన సంభాషణను ఆశక్తిగా తిలకించారు.

**మంత్రి**: బాబు నీ పేరేంటి?
విద్యార్థి: వరుణగౌడ్ సార్
**మంత్రి:** ఏమి చదువు తున్నావ్?
విద్యార్థి: డిప్లమా ఇంజనీరింగ్ చదువుతున్నాను సార్.
**మంత్రి :** డిప్లమా అంటే... పాలిటెక్నికలా!
విద్యార్థి: అవును సార్.
**మంత్రి :** అందులో ఏ గ్రూప్ చదువు తున్నావ్? ఎక్కడ
విద్యార్థి: ఈసీఈ చదువుతున్నాను సార్...

లయోలా పాలిటెక్నికల్ కాలేజ్ పులివెందుల లో.... అని సమాధానం ఇవ్వగా... మంత్రి చిరునవ్వుతో నవ్వి నేను కూడా పాలిటెక్నికల్ చదివాను. నేను ఈసీఈ గ్రూప్ చదివానని గత జ్ఞాపకాలను విద్యార్థి, విలేకరుల సమక్షంలో మంత్రి పేర్కొనడం పలువురిలో ఆనందంతో పాటు వారి సంభాషణను ఆశక్తిగా తిలకించడం వారి వంతైంది.

# సర్వేపల్లి ట్యుటోరియల్‌లో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

**- భక్తి శ్రద్ధలతో పాల్గొన్న విద్యార్థులు**



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని టీచర్స్ కాలనీ యందు సర్వేపల్లి ట్యుటోరియల్ నందు ఘనంగా వినాయకుని ఉత్సవాలు నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు ట్యుటోరియల్ వ్యవస్థాపకులు బిల్లే జయశంకర్ లు కలసి భక్తిశ్రద్ధలతో వినాయకుని పసుపు, కుంకుమలతో అలంకరించి, నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం విగ్నేశ్వరుని ప్రవచనాలతో భక్తిని చాటారు. కులమతాలకు అతీతంగా ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో జ్ఞానము, బుద్ధి, ధైర్యము, వినయ విధేయతలు, మంచి చదువు చేకూర్చాలని గణనాథుని కోరారు. అనంతరం పర్యావరణంలో భాగంగా మట్టి వినాయకుడిని పూజిద్దాం. కాలుష్య నీటిని నివారిద్దాం. రంగుల బొమ్మలు వద్దు. పర్యావరణ కాలుష్యా నివారణ చర్యల్లో భాగంగా సమాజంలో మట్టి బొమ్మల గురించి వివరిద్దాం. విద్యార్థులే సమాజానికి స్ఫూర్తిదాయకం అవుదామని ట్యుటోరియల్ నిర్వహిరాలు వసంతలక్ష్మి పేర్కొన్నారు.

# మిథున్ రెడ్డిని కలిసిన మాజీ మంత్రి మాలగుండ్ల



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** లిక్కర్ కేసులో భాగంగా అరెస్ట్ అయి రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్న రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథిన్ రెడ్డిని మాజీ మంత్రి శంకర్ నారాయణ కలవడం జరిగింది. అనంతరం అయన మాట్లాడుతు అధికారం చేపట్టిన నాటి నుండి కూటమి ప్రభుత్వం వైసీపి నాయకులపై అక్రమ కేసులు పెట్టి అణచి వేయాలని చూస్తావుందని, ఎంత అణచి వేస్తె అంత పైకి లేస్తారని ప్రజలు కూడా ఈ అక్రమ కేసులు పై ప్రభుత్వం పై తిరగ బడడానికి సిద్దంగా వున్నారన్నారు. చటం పై మాకు అపార గౌరవం ఉందని న్యాయం గెలిచి మిథిన్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీలు గోరంట్ల మాధవ్, మార్గాని భరత్ తదితరులు కలరు.

# రాప్తాడులో ఘనంగా వాడవాడలా వినాయక చవితి ఉత్సవాలు

**-చిన్మయ నగర్ లో ప్రత్యేక ఆకర్షణగా ఆపరేషన్ సింధూర్ వినాయకుడు**





**రాప్తాడు మేజర్ న్యూస్** :మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పురవీధుల్లో ,వాడవాడలా ప్రజలు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పండుగను ఘనంగా జరుపు కున్నారు . ఈ సందర్భంగా మండల కేంద్రంలో ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు . అదేవిధంగా మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలకు సహకారం అందించిన దాతలకు విగ్రహ దాతలకు ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.-చిన్మయ నగర్ లో ప్రత్యేక ఆకర్షణగా ఆపరేషన్ సిందూర్ వినాయకుడు మండల పరిధిలోని చిన్మయ నగర్ లో ప్రత్యేక ఆకర్షణగా ఆపరేషన్ సిందూర్ వినాయకుడు పూజలు అందుకుంటున్నాడు

# కొల్హాపురమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా వినాయకచవితి ఉత్సవాలు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొల్లాపురమ్మ ఆలయం వద్ద శ్రీ కొల్లాపురమ్మ వినాయక ఉత్సవ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్వామి విగ్రహానికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి రోజు విశిష్టతన భక్తులకు తెలియజేశారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.



## పంచాయతీ సెక్రెటరీపై దాడి అమానుషం..

### - ఆల్ మేవా సంఘం

అనంతపురం, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మండలం కమ్మవారి పంచాయతీ కార్యదర్శి ఫారూఖ్ పై దాడి చేయడం అమానుష చర్యగా ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఒక ప్రకటన ద్వారా ఖండించింది. విధి నిర్వహణలో భాగంగా గోరంట్ల మండలం కోట కమ్మవారి పల్లి గ్రామంలో సచివాలయ సిబ్బంది ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడం ప్రభుత్వ ఉద్యోగులుగా సరైనది కాదని సంఘం నాయకులు పేర్కొన్నారు. ఏదైనా సమస్య తలెత్తినప్పుడు దానిని సంబంధిత శాఖ అధికారులకు తెలియజేసి సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోవాలి తప్ప దాడులకు దిగరాదని సూచించారు. వివిధ పని ఒత్తిళ్ళ కారణంగా ఒక సర్వే విషయంలో జరిగిన ఈ సంఘటన భవిష్యత్తులో పునరావతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆల్ మే వా సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. దాడి చేసిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడిలో గాయపడిన కమ్మవారి పల్లి పంచాయతీ కార్యదర్శి ఫారుక్ మెరుగైన వైద్యం కోసం అనంతపురం లోని ప్రైవేట్ వైద్యశాల కు తరలించిన నేపథ్యంలో మైనార్టీ ఉద్యోగ సంఘం నాయకులు ఘటనలో గాయపడిన ఫారూక్ ను బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ఈ విషయంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని బాధితునికి హామీ ఇచ్చారు. ఆల్ మేవా నాయకులు షేక్ షా వలి, ఫారుక్ మహమ్మద్, దౌలా, మహమ్మద్ రఫీ, సర్దార్, జిలాన్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో చిన్నారికి అంతిమ సంస్కారాలు




అనంతపురం, మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం పాపంపల్లికి చెందిన దర్శిని 5 సంవత్సరాల చిన్నారిని రెండు రోజుల క్రితం జ్వరం రావడంతో అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకొని వచ్చారు. ఇక్కడ వైద్యం అందుకుంటూ ఫిట్స్ రావడంతో చిన్నారి మృతి చెందినది. వెంటనే డిశ్చార్జ్ చేసి డాక్టర్లు బయటకు పంపినారు. అభయ హాస్పిటల్ డాక్టర్ నాగభూషణం సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ కు సమాచారం అందించగా వెంటనే చేరుకుని తాము నారాయణ సేవ నిర్వహించే ప్రాంతంలో ఉంచి వారి నుంచి ఒక గంట లోపల ఒక ప్రత్యేక వాహన ఏర్పాటు చేసి గుత్తి రోడ్ లోని హరిచంద్ర ఘాట్లో హిందూ సాంప్రదాయ పద్ధతిలో ఖననం చేసి అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు గత 18 సంవత్సరాలుగా 1791మందికి అంతిమ సంస్కారాలు పూర్తి చేశామని, ఈ కార్యక్రమంకి రుక్మిణి,సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందించమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర ,నాగరాజు , విజయ భాస్కర్ పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య..

పరిగి మేజర్ న్యూస్: మండలంలోని కోడిగెనహళ్లి గ్రామంలో పూజిత సాయి (25) సాఫ్ట్వేర్ కంపెనీలో పని చేస్తుంది గురువారం ఉదయం ఒంటరితనంతో జీవితంపై విరక్తితో ఉరివేసుకొని మరణించింది. తండ్రి సంపత్ ఫిర్యాదు మేరకు పరిగి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## సిఐటియు జిల్లా మహాసభలు వాయిదా

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : 10వ సిఐటియు మహాసభలను పెనుగొండలో ఈనెల 30, 31న నిర్వహించాలని తలంచామని, అనివార్య కారణాల వలన వాయిదా వేసినట్లు సిఐటి యూ నాయకులు తెలిపారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయం లో వారు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా 10వ సిఐటియు జిల్లా మహాసభలు రాష్ట్ర నాయకత్వానికి ఆ తేదీలలో రావడానికి వీలు కలగకపోవడంతో మహాసభలను ప్రస్తుతానికి వాయిదా వేసుకుంటున్నామని తెలిపారు. మళ్లీ మహాసభలు ఎప్పుడు అనే విషయంలో రాష్ట్ర నాయకులు ఇచ్చే సమయాన్నిబట్టి జిల్లాలో మహాసభలను సిఐటియు జిల్లా కమిటీ నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు జెడ్పీ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు జిఎల్ నరసింహులు, జిల్లా కార్యదర్శులు లక్ష్మీనారాయణ, పెడబల్లి బాబా, సి రామకృష్ణ పాల్గొన్నారు.




## విద్యుత్ అమరవీరులకు సీపీఎం, సీఐటీయూ నాయకుల నివాళులు



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** విద్యుత్ అమరవీరుల పోరాటం చిరస్మరణీయమని, బషీర్‌బాగ్ పోరాట స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సిపిఎం సిఐటియు నాయకులు తెలిపారు. 2000 సంవత్సరం ఆగస్టు 28న బషీర్‌బాగ్‌లో జరిగిన విద్యుత్ ఉద్యమ పోరాటంలో అమరులైన కామ్రేడ్ రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిల వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు గురువారం పుట్టపర్తి జిల్లా కేంద్రంలోని సీపీఎం, సీఐటీయూ కార్యాలయాల్లో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, సిఐటియు జిల్లా కార్యదర్శి ఈ యస్ వెంకటేష్ మాట్లాడుతూవిద్యుత్ చార్జీలను తగ్గించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉద్యమిస్తున్న తరుణంలో ప్రభుత్వం పోలీసులతో బాష్ప వాయువును ప్రయోగించి, గుర్రాలతో తొక్కించి కాల్పులు జరపడంతో ముగ్గురు కామ్రేడ్లు (బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ) నేలకొరిగారని గుర్తు చేశారు. పెంచినవిద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకుని అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టి అనేక నిర్బంధాలను పెట్టినప్పటికీ ఆనాడు అనేక పోరాటాలు చేసిన చరిత్ర సిపిఎం పార్టీకి ఉన్నదన్నారు. నేడు అదే రీతిలో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు సంస్కరణలపై అనుసరిస్తున్న మొండి వైఖరిని విడనాడి , కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు ను తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు ను తొలగించేంతవరకు పోరాటం చేస్తామని సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.,రైతులకు మేలు జరిగే విధంగా చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జెడ్.పీ శ్రీనివాసులు, జి యల్ నరసింహులు , లక్ష్మీనారాయణ, నాయకులు బ్యాళ్ల అంజి, పైపల్లి గంగాధర, అంకె ముత్యాలు, సాకే వెంకటేష్, పెడపల్లి బాబా, సిద్దు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు



మడకశిర, మేజర్ న్యూస్:: వినాయక చవితి వేడుకలలో భాగంగా స్థానిక పట్టణంలో గురువారం గణనాథుని నామస్మరణం తో భక్తాదులు మండపాలను ఏర్పాటు చేసి వివిధ రూపాలతో గణనాథులు కొలువు తీర్చి భక్తిశ్రద్ధలతో వినాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మడకశిరలో మొట్టమొదటిసారిగా 1973 లో గాంధీ బజారు లో ఆర్య వైశ్య ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు ప్రారంభమయ్యాయని తర్వాత మడకశిర కోటవీధిలో శ్రీ శిశువిద్య వినాయక స్వామి వారు ఉత్సవాలు 1981 లో ప్రారంభమయ్యాయని భక్తాదులు తెలిపారు. ఆనాటి నుండి నేటికీ పట్టణంలో దాదాపు 30 చోట్ల వినాయకుని మండపాలను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో భక్తాదులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలలో భాగంగా గాంధీ బజార్లో గాంధీ వినాయకుడిని మరియు కిరాణా వినాయకుడిని ఏర్పాటు చేశారు. కోటవీధిలో అయోధ్య రామ రూపంలో శిశువిద్య గణపతి దర్శనమిస్తున్నాడు. శివాపురంలో చత్రపతి శివాజీ రూపంలో దర్శనమిస్తున్నాడు ఎక్కడ చూసినా ఒక గణపయ్యకు మించి ఇంకొక గణపయ్యలు పట్టణంలో దర్శనమిస్తున్నారు. ఈ గణేష్ ఉత్సవాల్లో అనేకమంది యువత, మహిళలు అధిక సంఖ్యలో గణనాథులని దర్శనం చేసుకుంటూ పూజ భజన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషం ఈ సందర్భంగా మడకశిర గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేవీన్ పురుషోత్తం బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ, ఈ గణేష్ ఉత్సవాలన్నది 1893 లో పూణే రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా బాలగంగాధర తిలక్ స్వతంత్ర సమరయోధుల్లో భాగంగా అందరూ ఒకచోట కలిసి మన దేశానికి స్వతంత్రం ఎలా తెచ్చుకోవాలా అనేదాన్ని గురించి మాట్లాడుకోవడానికి వినాయక మండపాలే ఇప్పటిలో సరైనవి అని అందరిని వేదికల మీదకు చేర్చి అక్కడ నుంచి స్వతంత్ర తెచ్చుకోవడానికి మార్గ లను ఎంచుకునే వారిని అలాగే మన దేశానికి స్వతంత్రం రావడానికి విగ్నేశ్వరుడు యాటంకం లేకున్నట్లు చేస్తాడని అందరిలోనూ భక్తి భావన నింపి హైందవ జాతి హిందూ సంప్రదాయాలు మొరగన పడకుండా ప్రతిష్టమైన పునాదులను వేయడం జరిగిందన్నారు. అది అప్పటినుంచి ఇప్పటివరకు దేశ దేశాల ఊరు రా ప్రాంతాల వారిగా గణేష్ మండపాలను ఏర్పాటు చేసి యువత పెద్ద ఎత్తున గణేష్ ఉత్సవాలు కానీ దుర్గామాత ఉత్సవాలు గాని ఇతర దేవతల ఉత్సవాలు కానీ జరుపుకుంటున్నారని ఆయన తెలియజేశారు. ప్రత్యేకంగా మడకశిరలో ఏటేటా గణేష్ మండపాలు ఎక్కువగా అవుతున్న తరుణంలో మడకశిర లో ఉన్నటువంటి గణేష్ ఉత్సవ సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యుత్ ఉద్యమ అమరవీరుల స్ఫూర్తిని కొనసాగిస్తాం

### - స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి - వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** విద్యుత్ చార్జీలను తగ్గించాలని 2000 సంవత్సరంలో ఆగస్టు 28న అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో విద్యుత్ ఉద్యమంలో అమరులైన వారి వర్ధంతి సభను వామపక్షాల ఆధ్వర్యంలో గురువారం అనంతపురం జిల్లా కేంద్రంలోనీ క్లాక్ టవర్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించి... ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి వామపక్ష పార్టీల నాయకులు నాగరాజు చంద్రశేఖర్ రఘు మాట్లాడుతూ 25 సంవత్సరాల కిందట నాటి , నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైదరాబాద్ కేంద్రంగా జరిగిన విద్యుత్ ఉద్యమంలో ముగ్గురి ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారని గుర్తు చేశారు. విద్యుత్ ఉద్యమంలో అసువులు బాసిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గిస్తామని నమ్మబలికిన తండ్రి కొడుకులు చంద్రబాబు లోకేష్ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ వెళ్లిన బాటలోనే వీళ్లు కూడా పయనిస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలపై రూ. 15400 కోట్లు విద్యుత్ చార్జీల భారాన్ని మోపారని మరో 12 వేల కోట్ల భారం పెట్టబోతున్నారని ప్రజా ఉద్యమం తప్పదని నారాయణస్వామి హెచ్చరించారు. విద్యుత్ ఉద్యమంలో అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపుతుండడం పై మండిపడ్డారు. 2000 సంవత్సరంలో చంద్రబాబు విద్యుత్ ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారని పదేళ్లపాటు అధికారానికి దూరమయ్యారని గుర్తు చేశారు. తిరిగి అదే తప్పు చేస్తున్నాడనీ, ఆ తప్పును గత సీఎం జగన్ పై మోపి ముందుకు సాగుతూ ఉండడం ఎంతవరకు సమంజసం అన్నారు. విద్యుత్ ఉద్యమం అప్పట్లో దేశంలోనే సంచలనాత్మకంగా చర్చనీయాంశంగా వుండేది. ఉద్యమం సమయంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాకుండా రాష్ట్ర సిఇఒగా ముద్ర వేసుకొని నియంతలా వ్యవహరించడంతోనే బాబు ఓటమికి గురైనా డని రాజారెడ్డి గుర్తు చేశారు. గత ఎన్నికల్లో ఊపు దింపుడు ఉపన్యాసాలు ఇచ్చి ప్రజలకు విద్యుత్ చార్జీలు తగ్గించడంలో పాటు స్మార్ట్ మీటర్లు అడ్డుకుంటామని చెప్పి రాష్ట్ర ప్రజలను మరోసారి మోసానికి గురి చేయడంపై కమ్యూనిస్టు లుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు మల్లికార్జున, రాజారెడ్డి ,నగర కార్యదర్శి శ్రీరాములు, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు టి. నారాయణస్వామి, పద్మావతి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగేంద్ర కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య ,రమణ, రాజేష్ ,కుళ్లాయిస్వామి, రమేష్ ,సిపిఐ నాయకులు కృష్ణుడు ,రామకృష్ణ నరేష్, ఆనంద్, అల్లిపీరా, జయలక్ష్మి ,ఎల్లుట్ల నారాయణస్వామి, ధనుంజయ జానకి మున్నా, సుందరరాజు మంజునాథ్, సమీర్, నాని, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక విగ్రహ ప్రతిమల నిర్వాహకులతో సమావేశం

లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం ఎస్సై నరేంద్ర ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో వినాయక పండుగ సందర్భంగా ఏర్పాటు చేసుకున్న వినాయక విగ్రహ మండపాల నిర్వాహ కులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హిందూపురం రూరల్ సీఐ జనార్దన్ హాజరై మాట్లా దారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా మండపాల నిర్వాహకులు పాటించా ల్సిన భద్రత ప్రాముఖ్యత చర్యలపై వారికి అవగాహన కల్పించారు. శాంతి సామరస్యాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత మండపాల నిర్వాహకులపై ఉందని, వేడుకలను సజావుగా విజయ వంతంగా ముగించాలని సూచించారు. పోలీసులు మీకు అందుబాటులో ఉంటారని ఏ చిన్న విషయమైనా పోలీసులతో చర్చించి పోలీసుల మార్గదర్శకాలను పాటించి నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వ హించాలని సూచించారు. సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బాలయ్య వీరాభిమాని నంబూరి సతీష్ జన్మదిన వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం చౌడేశ్వరి కాలనీలో ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యాలయం వద్ద గురువారం ఆల్ ఇండియా ఎన్ బి కె ఫ్యాన్స్ కన్వీనర్ నంబూరి సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు ఎన్ బికె ఫాన్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి దుశ్శాలువా పూల గజమాలతో సత్కరించి నంబూరి సతీష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, టిడిపి నాయకులు బాచి, అమర్, బాబా ఎన్.బి.కె ఫాన్స్ బండారు బాలాజీ, హెచ్ఎన్ రాము, సంపత్ కుమార్, రమేష్, నారాయణస్వామి, రాజు, ఈ శ్రీనివాసులు, ఆది, అనంత, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



కూడేరు మేజర్ న్యూస్: ఉరవకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్,సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను అనంతపురంలో గురువారం మంత్రి సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు 16 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూడేరు మండల వ్యాప్తంగా పలు గ్రామాల లబ్దిదారులకు వారికి అందజేయడం జరిగినది. ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఈ సహాయం అందిస్తున్నాం అని అన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

తాడిపత్రి, మేజర్ న్యూస్: అప్పుల బాధతో వ్యక్తి బుధవారం అర్ధరాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. రూరల్ పోలీసుల వివరాల మేరకు తాడిపత్రి మండల పరిధిలోని పులి ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన దూదేకుల హాజీవలి(35) డ్రైవర్ వృత్తిగా జీవనం సాగించేవాడు. ఇటీవలి కొత్త ఐచర్ వాహన కొనుగోలు కోసం14 లక్షలు అప్పు చేశాడు. వాహనానికి బాడుగలు రాకపోవడంతో అప్పులు చెల్లించడం ఆలస్యం కావడంతో తీవ్ర ఇబ్బందులు గురయ్యాడు. దీంతో విసిగిపోయి మనస్థాపానికి గురై తన ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబీకులు వెంటనే ప్రభుత్వ తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు.కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం తగిలించినట్లు సిఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. మృతుడి కి భార్య ముంతాజ్ బేగం, కుమారుడు రియాజ్ (9), కూతురు నూరి (8) ఉన్నారు.

# పెన్షన్లపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు : ఎమ్మెల్యే



శింగనమల,మేజర్ న్యూస్ : అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందజేయడం టీడీపీ పాలనలోనే సాధ్యం అని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల హక్కుగా, పేదలకు భరోసాగా పింఛన్ వ్యవస్థను రూపొందించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అర్హులందరికి పింఛన్ అందిస్తున్నట్లు తెలియజేశారు.పింఛన్ల పై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక వైసీపీ పింఛన్ల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు.గత ఐదేండ్ల వైసీపీ పాలనలో అనర్హులకు, పార్టీ కార్యకర్తలకు పింఛన్లు మంజూరు చేసి, ఇప్పుడు అర్హుల పరిశీలనను పింఛన్లు తీసేశారని వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని తెలిపారు. వాస్తవానికి ఇప్పటివరకు ఒక్క అర్హులైన లబ్ధిదారుని పింఛన్ కూడా రద్దు కాలేదని తెలిపారు. ప్రజలను మోసం చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్న వైసీపీకి, పెన్షన్లపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.

# భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి..

## వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ..



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ సెక్టార్, వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ, తదితర అంశాలపై ఆర్డీఓలు, కెఆర్ఆర్సి ఎస్డిసి, తహసీల్దార్లు, సర్వే ఎడి, మండల సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్.హెచ్ 544డి, ఎన్.హెచ్47, ఎన్. హెచ్42, ఎన్.హెచ్155, తదితర ప్రాజెక్టులకు భూసేకరణ, భూబదలాయింపునకు సంబంధించిన ప్రక్రియలు వేగంగా చేపట్టాలన్నారు. ఇందులో ఎలాంటి ఆలస్యం ఉండరాదన్నారు. రెవెన్యూ సమస్యలను పెండింగ్ లేకుండా సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఏపీ సేవా, మీసేవా సేవలను ఎప్పట కప్పుడు పరిష్కరించాలన్నారు. రీ సర్వే అంశాలపై దృష్టి సారించి వేగవంతంగా చేపట్టాలన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి సంబంధించిన భూ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించా లన్నారు. అలాగే సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్ సంబంధించిన అప్లికేషన్స్ త్వరితగతిన పరిష్కరించాలని, హౌసింగ్ ఫర్ ఆల్ పథకం కింద అర్హులైన అందరి నుంచి ఇంటి పట్టాల కొరకు దరఖాస్తులు స్వీకరించి వాటిని నియమ నిబంధనల ప్రకారం నిర్దిత సమయంలో పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం కొత్తగా జారీ చేస్తున్న పట్టాదారు పాసుపుస్తకాలకు సంబంధించి ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే వాటిని వెంటనే సరి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆర్డీఓలు, కెఆర్ఆర్సి ఎస్డిసి, తహసీల్దార్లు, సర్వే ఎడి, మండల సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అమరవీరులకు నివాళులు




కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రంలోని సీపీయం కార్యాలయం నందు గురువారం విద్యుత్ ఆగయత్యం తో మరణించిన కార్మికుల అమరవీరులకు పూలహారాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని బషీర్బాగ్ లో జరిగిన పోరాటంలో తుపాకీ తూటాలకు బలైన కామ్రేడ్ బాలస్వామి రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటాలకు పూలహార వేసి నివాళులు అర్పించడం జరిగిందన్నారు ఆనాడు చంద్రబాబు ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని అనేక పోరాటాలు చేసినప్పటికీ విద్యుత్ చార్జీలు తగ్గించకపోవడంతో పెద్ద ఎత్తున ప్రజలు రైతులు వ్యవసాయ కూలీలు మధ్యతరగతి ఉద్యోగులు మేధావులు వ్యతిరేకించారన్నారు ఆ పోరాటంలో చనిపోయిన కామ్రేడ్స్ ఆశయాలను ముందుకు తీసుకుపోతామని ప్రస్తుత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి స్మార్ట్ మీటర్లు ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో అదనపు భారాలు మోపుతున్నదని దీనిని వ్యతిరేకించి రానున్న కాలంలో సిపిఎం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాటాలకు శ్రీకారం చుడతామన్నారు ప్రస్తుతం ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పేరుతో ప్రజల పైన బలవంతంగా స్మార్ట్ మీటర్లు తీసుకోవాలని ఒత్తిడి చేస్తుందన్నారు అందులో భాగంగా కూడేరు మండలంలోని కడదరకుంట తదితర గ్రామాలలో విద్యుత్ అధికారులు బలవంతంగా 1850 రూపాయలు కట్టమని ఒత్తిడి చేస్తున్నారన్నారు ఈ విధానాన్ని అధికారులు ఇలాగే కొనసాగిస్తే కరెంట్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు మండలంలో ఎక్కడా కూడా బలవంతంగా స్మార్ట్ మీటర్లు బిగించకూడదని డిమాండ్ చేశారు.

## అన్నదానం



కూడేరు మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కరుట్లపల్లి గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఈడిగ కృష్ణవేణి మరియు ఆమె కుమారుడు జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఈడిగ సాయికుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా జరిగింది.ఈ ఏడాది గత రెండు రోజులుగా స్థానిక ఆర్డీటి స్కూల్ దగ్గరలోని వినాయక మండపం ప్రాంగణంలో వారు గ్రామ పెద్దల సహకారంతో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం విశేషం. ప్రతిరోజు వందల మందికి అన్నదానం చేస్తున్న వారి కుటుంబ సభ్యులను స్థానిక ప్రజలు అభినందిస్తూ వారు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రతిరోజు రాత్రిపూట ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాల ను గుర్తుచేస్తూ చిన్న పిల్లలతో మరియు మహిళలతో ఆటల పోటీలు, మ్యాజిక్ షో, మిమిక్రీ, చిన్నారుల నృత్య ప్రదర్శన కార్యక్రమాలతో స్థానిక ప్రజలను రంజింప చేస్తున్నారు. అంబేద్కర్ వినాయక యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక చవితికి స్థానిక ప్రజలు సహకారం మరువలేనిదని ఈ కార్యక్రమాన్ని ముప్పై సంవత్సరాలుగా చేస్తున్నామని భవిష్యత్తులో సైతం అందరి సహకారంతో ఇలాగే కొనసాగిస్తామని సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.




## మీ పేర్లు రాసి ఆత్మహత్య చేసుకుంటాం : భార్యాభర్తలు

### - బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారికీ, బెదిరింపులు

**అనంతపురం మేజర్ న్యూస్** :అనంతపురం నగరంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్ అధికారిని కుష్బూ తిప్పారెడ్డి అన్న వ్యక్తి తమ హాస్టల్ లీజుకు తీసుకోవాలని, లేకపోతే మీ పేర్లు పెట్టి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించారు.బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కుష్బూ ఫిర్యాదు మేరకు వన్టౌన్ సీఐ వెంకటేశ్వర్లు విచారణ కొనసాగిస్తున్నారు.గతంలో 2022లో భైరవ నగర్ లో బీసీ వెల్ఫేర్ హాస్టల్ కు చెందిన భవనాన్ని అడిగారు అయితే తాను భవనాన్ని ఇస్తానని, అధికారులకు చెప్పాడు. ఆర్డీ ఆ భవనాన్ని వేరే వారికి లేచి ఇచ్చాడు తిప్పారెడ్డి. అందువల్ల బీసీ అధికారులు ఆ భవనాన్ని తీసుకోలేదు. తర్వాత మూడు సంవత్సరాల పరిధి అయిపోవడంతో ఏప్రిల్ తో ఆ భవనం ఖాళీ చేశారు. ఇప్పుడా భవనాన్ని తాను అద్దెకిస్తానని బీసీ వెల్ఫేర్ అధికారులకు తిప్పారెడ్డి తెలియజేశాడు. అయితే తమకు ఆ భవనం అవసరం లేదని అధికారులు చెప్పడంతో తనకు కచ్చితంగా భవనాన్ని మీరు లీజుకు తీసుకోవాలని, లేకపోతే మీ పేర్లు రాసి భార్యాభర్త ఇద్దరం చనిపోతామని కుష్బూ అధికారికి తిప్పారెడ్డి బెదిరించాడు. జిల్లా అధికారి కుష్బూ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.

## ఘనంగా విహెచ్ పిఎస్ ఆవిర్భావ దినోత్సవం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వికలాంగుల హక్కుల పోరాట సమితి ( విహెచ్పిఎస్) 18 ఆవిర్భావ దినోత్సవం గురువారం నగరంలోని ఎస్సీ బాలుర హాస్టల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ. పెద్దన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వికలాంగులకు పంచిపెట్టారు. అనంతరం పెద్దన్న మాట్లాడుతూ 2007 ఆగస్టు 28న విశాఖపట్నంలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వీహెచ్పీఎస్ కమిటీని స్థాపించారన్నారు. ఆనాడు ఎన్నో ప్రభుత్వాలు మారిన వికలాంగుల జీవితాలు మాత్రం మారలేదని వికలాంగుల పెన్షన్ రూ. 75 రూపాయలు మాత్రమే ఇచ్చే వారన్నారు. సమాజములో వికలాంగులకు ఆత్మగౌరవం, గుర్తింపు, హక్కుల కోసం ఎన్నో పోరాటాలను మందకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. మందకృష్ణ పోరాటాల వల్లే నేడు వికలాంగులకు రూ. 6000 నుంచి రూ.15,000 వరకు పింఛన్ అందుతుందని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు, హక్కులను సాధించుకోవడానికి ప్రతి ఒక్క వికలాంగులు ఉద్యమాలకు సిద్ధమై ఉండాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న వికలాంగులకు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు సామ్రాట్ మధు, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు జానకిరామయ్య, విహెచ్పిఎస్ మహిళ అధ్యక్షురాలు జయమ్మ ,ఎంఆర్పిఎస్ మహిళ అధ్యక్షురాలు జగ్గల స్వతంత్ర కుమారి ,వీహెచ్పీఎస్ నాయకులు వెంకటేష్, ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు ,మల్లికార్జున, రెడ్డప్ప ,ఎంజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చకారి ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మారెమ్మ దేవి సిడిమానోత్సవం

### - భక్తిశ్రద్ధలతో తిలకించిన భక్తులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: మారెమ్మ పండుగ వేడుకల సందర్భంగా పట్టణంలోని కోట ఏరియాలో వున్న మారెమ్మ దేవాలయం, ఓబుళాచారి రోడ్డులోని పెద్దమారెమ్మ దేవాలయం, నేసేపేటలోని దండు మారెమ్మ దేవాలయం వద్ద బుధవారం సాయంత్రం ఘనంగా సిడిమానోత్సవం నిర్వహించారు. మారెమ్మ జాతర అనంతరం మరుసటిరోజు సిడిమానోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీ. ఈ సంవత్సరం కోట ఏరియాలోని మారెమ్మ గుడివద్ద నిర్వహించిన సిడిమానోత్సవం సందర్భంగా మూడురోజుల పాటు ఉపవాసదీక్ష వున్న వ్యక్తిని వారి ఇంటివద్ద నుండి మేళతాళాలతో గుడివద్దకు తీసుకువచ్చి , దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన అనంతరం ఆ వ్యక్తిని సిడిమానుకు కట్టి గాలిలో మూడు రౌండ్లు తిప్పుతారు. ఈ సమయంలో భక్తులు సిడిమానుకు అరటి పళ్లను విసిరి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సిడిమానోత్సవాన్ని వైఎస్సార్సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డితో పాటు వాల్మీకిసంఘం అధ్యక్షులు బండి కిష్టప్ప, వైఎస్సార్సీపీ టౌన్ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, ఉపేంద్రరెడ్డి, పొరాళు శివతో పాటు భక్తులు అశేషంగా తరలివచ్చి తిలకించారు. పట్టణంలో జరిగిన సడిమానోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అర్బన్ సీఐ జయనాయక్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా ఆలయ కమిటీల సభ్యులు, పురప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

# అర్హులకు పెన్షన్లు ఇచ్చేలా చర్యలు

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం ఎంఐ ట్యాంకులు , గ్రౌండ్ వాటర్, పీఎం- కుసుమ్ కు సంబంధించిన భూ సమస్యలు, పెన్షన్లు, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్లోడ్, యూరియా లభ్యత %డ% ధర నిర్ణయం, జిల్లా జువెనైల్ జస్టిస్ కమిటీల ఏర్పాటు %డ% అమలు, భారత వైమానిక దళంపై సమస్యలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వికలాంగుల పెన్షన్లకు సంబంధించి 7,113 మందిని అనర్హులుగా గుర్తించి నోటీసులు ఇవ్వడం జరిగిందని, వారు తిరిగి దరఖాస్తు చేసుకున్న వాటికి సంబంధించి పరిశీలన చేసి అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో పీఎం కుసుమ్ కింద 111 మెగావాట్ల సోలార్ జనరేషన్ కోసం అవసరమైన 499 ఎకరాలకు సంబంధించిన భూ సమస్యలను వారం రోజుల్లోపు పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో గణేష్ నిమజ్జన వేడుకలు జరుపుకోవాలి : ఎస్పీ వి.రత్న

### - మత పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి యుత సమావేశం

### - సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకు రావాలి



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్** : కలసి మెలిసి సోదర భావంతో మత సామరస్యానికి ప్రతీగా ఈ వినాయక నిమ జ్జనం వేడుకలు భక్తి శ్రద్ధలతో జరుపుకో వాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ సూచించారు. కదిరిలో సెప్టెంబర్ 2వ తేదీన వినాయక నిమజ్జనము వేడుక లు జరుగుతున్న నేపథ్యంలో గురు వారం జిల్లా ఎస్పీ వి. రత్న కదిరి పట్టణంలో పర్యటించారు. తొలుత విగ్రహాలు ఊరేగింపుగా వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న అక్బరియా మసీదు, ఈద్గాను, అలంఖాన్ మసీ దులను పరిశీలించి ముస్లిం మత పెద్దలతో మాట్లాడారు. మతసా మరస్యానికి ప్రతీగా అందరూ కలిసి మెలిసి ఈ వేడుకలు జరుపుకోవాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడా లన్నారు. అనంతరం హిందూపురం రోడ్డు లోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువకు లతో సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కదిరిలో ఏడు రోజుల పాటు జరుగుతున్న ఈ వేడుకలు ప్రశాం తంగా నిర్వహించు కోవడముతో పాటు నిమజ్జనము కార్యక్రమాన్ని కూడా ఎంతో భక్తి శ్రద్ధలతో క్రమశిక్షణతో నిర్వహిం చాలని ఎస్పీ పిలుపునిచ్చారు. నిమజ్జన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, అనుసరిం చాల్సిన నియమావళి తదితర అంశాలపై గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలియ జేశారు. వర్షాలు పడుతున్నందున వినాయక మండపాల వద్ద ఏర్పాటుచేసిన విద్యుత్ పరికరాలు వంటి విషయములో జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. కదిరి పట్టణంలో అన్ని మతాల చెందినవారు ఉన్నారని మత సామరస్యానికి ప్రతీతిగా ఈ వేడుకలు జరుపుకోవాలని సూచించారు.కదిరి పట్టణంలో సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టడముతో పాటు డ్రోన్ల ద్వారా నిరంతరం పర్యవే క్షిస్తామన్నారు. నిమజ్జన సమయంలో చిన్నపిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. డీజేల ద్వారా అధిక శబ్దా లతో ప్రజలకు ఇబ్బం దులు పెట్టకూడద న్నారు. మహిళలు చిన్నారులతో ఆటలు పాటల పోటీలు సంస్కృతి కార్యక్ర మాలు నిర్వహించు కోవాలని సూచిం చారు. నిమజ్జనం రోజు ఉదయం పద కొండు గంటల నుంచి విగ్రహాలు ఊరేగింపు తో రాత్రి 12 గంటలకు పూర్తి చేయాలని నిమజ్జనము రోజున పోలీసు వారు సూచిం చిన నియమ నిబంధ నలు తప్పక పాటించా లన్నారు.ట్రాఫిక్ కు అంతరాయము కలిగించకుండా అందరూ సహకరించాలన్నారు. పుకార్లు, వదంతలను ప్రచా రము చేయడము, నమ్మటం చేయవద్దని తెలియ జేశారు.నిమజ్జనము చేసే ప్రాంతాలలో అన్ని జాగ్రత్తగా తీసుకోవా లని అధికారులకు సూచించారు. పోలీస్ నిబంధనలు ఎవరైనా అధికమిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని తెలియ జేశారు.ఆర్డీవో ,మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఎటు వంటి కవ్వింపు చర్యలకు పాల్పడ కుండా ఈ నిమజ్జనం వేడుకలు అందరూ ప్రశాంతంగా జరుపుకో వాలని సూచించారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు, ఆర్డీవో శర్మ, డీఎస్పీ శివ నారాయణ స్వామి, మునిసిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, ట్రాన్స్కో ఏఈ, సిఐలు డివి నారాయణరెడ్డి, నాగేంద్ర, నిరంజన్ రెడ్డి, ఎస్సైలు ,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## ప్రజల నడ్డి విరుస్తున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చిన విద్యుత్ స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చేయాలని పాత మీటర్లు ఉండే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తూ ఈరోజు మండల డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని విద్యుత్ అమరవీరులకు నివాళులర్పిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహిచారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 2000 సం?లో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ముగ్గురు అమరులై 25సం?లు కావస్తున్నది. ఆ ఉద్యమం ఫలితంగా దాదాపు 2 దశాబ్దాల పాటు విద్యుత్ చార్జీల పెంపుకు ఏ ప్రభుత్వం సాహసించలేదు. కానీ గత వైసిపి ప్రభుత్వం సంస్కరణల పేరుతో ప్రజలపై వేసిన వేలాది కోట్ల రూపాయల భారాలను రద్దు చేస్తామని ప్రకటించిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అదే విధానాలను కొనసాగిస్తున్నది. గత ప్రభుత్వం ప్రారంభించిన అదాని కంపెనీ స్మార్ట్ మీటర్లను ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నది. ఫలితంగా ప్రత్యేకించి పేద, మధ్య తరగతి ప్రజలు, చిన్న మధ్య తరహా పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి గత ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ సంస్కరణలను రద్దు చేయాలని సిపిఎంగా డిమాండ్ చేస్తున్నాం. అందుకనే రాష్ట్ర వ్యాప్తంగా ఆగష్టు 28వ తేదీన ప్రతిజ్ఞా దినంగా పాటించాలని సిపిఎం పార్టీగా పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పెద్దన్న, రుద్రయ్య, గోవిందా, ఆంజనేయ, ఉల్లిగప్ప, కృష్ణ, నాగేంద్ర తదితరులు తదితరులు పాల్గొన్నారు..

# బీటీపీ కాలువ పనుల్లో నిర్లక్ష్యం తగదు

**నాలుగు నెలల్లో కుప్పంకు కాలువ నీళ్లు**

**ప్రారంభానికి నోచుకోని కుందుర్పి బ్రాంచ్ కెనాల్ పనులు**

**బీటీపీ కాలువ 110కోట్ల బడ్జెట్ ఎక్కడ**

**మాజీ ఎంపీ తలారి రంగయ్య**



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి బిటిపి బ్రాంచ్ కెనాల్ పనుల ప్రారంభంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు నిర్లక్ష్యం తగదని మాజీ ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. కుప్పంలో నాలుగు నెలలకే కాలువ పనులు పూర్తి చేసిన ఎస్ఆర్సి కాంట్రాక్టర్ సొంత నియోజకవర్గంలోని బిటిపి కాలువ పనులపై నిర్లక్ష్యం ఎందుకని ఆయన సూటిగా ప్రశ్నించారు. బిటిపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ కాలువముగింపు ప్రాంతమైన కదరంపల్లి - బేస్తరపల్లి ప్రాంతాన్ని వైసీపీ మండల కన్వీనర్ కురుబ హనుమంతరాయుడు, గోళ్ళ సూరి, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ కేంచంపల్లి పాలాక్షి వైసీపీ నాయకులతో కూడిన వైసీపీబృందం గురువారం కుందుర్పి మండలం కాలువ ముగింపు ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య మాట్లాడుతూ బడ్జెట్లో కుందుర్పి బిటిపి బ్రాంచ్ కెనాల్ పనుల కోసం 110కోట్లు రూపాయలు ప్రభుత్వం కేటాయించింది ఇంతవరకు కాలువ కోసం భూములు ఇచ్చిన రైతులకు పైసా ఇవ్వకపోగా, గత ప్రభుత్వంలో జరిగిన కాలువ పనులే తప్ప, ఎక్కడ గంపమట్టి తీయని చంద్రబాబు ప్రభుత్వం బిటిపి కాలువ బడ్జెట్ నిధులు ఏం చేసిందన్నారు. కుప్పం నియోజకవర్గంలో కేవలం నాలుగు నెలల్లో కాలువ పనులు చేసి నీళ్ళు అందించామని రాష్ట్ర ముఖ్యమంత్రి చెబుతున్నారు. ఆ కెనాల్ పనులు శరవేగంగా పూర్తి చేసిన అలిమినేని సురేందర్ బాబు ఎస్ఆర్సి కాంట్రాక్టర్ సొంత నియోజకవర్గంలో పనులు ప్రారంభించకపోవడం వెనక అంతర్యం ఏమిటన్నారు. ఎన్నికల సమయంలో అనేక మంది టీడీపీ నాయకులు మాట్లాడుతూ సురేందర్ బాబు గెలిస్తే అన్ని యంత్ర పనిముట్లు ఆయన దగ్గర ఉన్నాయని నెలల్లో కాలువ పనులు పూర్తి చేస్తారని ప్రజలను నమ్మించారు. సంవత్సరం పూర్తి అయిన కాలువ గురించి పట్టించుకోని ఎమ్మెల్యేను టిడిపి నాయకులు నిలదీయాలన్నారు. కరువుతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాలో ఎలాంటి వనరులు లేని కళ్యాణదుర్గం నియోజకవర్గంలో బిటిపి కాలువ పనులు పట్టించుకోని ఎమ్మెల్యే కుప్పం కెనాల్ పనులపై ఎందుకు అంత శ్రద్ధ ఎందుకన్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గానికి నీళ్ల తీసుకుపోయేందుకు తీసుకున్న శ్రద్ధ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలపై కూడా ముఖ్యమంత్రి చూపాలన్నారు. ఎమ్మెల్యేగా సురేంద్రబాబును గెలిపిస్తే కాలువ పనులు నెలల్లో శరవేగంగా జరుగుతాయన్న గంపెడు ఆశలతో నియోజకవర్గ ప్రజలు ఓట్లేశరని బిటిపికాలువ పనులు ప్రారంభం కాకపోవడం నియోజకవర్గ రైతులు, ప్రజలు పాలిట ఆయన గెలుపు శాపంగా మారిందన్నారు. ఎన్నికల సమయంలో మీరిచ్చిన వాగ్దానాల వీడియోలను ఒకసారి పున పరిశీలించుకుని తక్షణమే బీటీపీ కాలువ పనులు ప్రారంభించక పోతే ప్రతిపక్షంగా ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు రాజగోపాల్ పీజీ ఈరన్న, ఎంపీటీసీ ఈరన్న, సర్పంచులు గంగాధర, జగన్ ప్రభాకర్, ఐటి విభాగం జిల్లా కార్యదర్శి నరేష్,ఎస్సీ సెల్ తాలూకా కన్వీనర్ తిప్పేస్వామి, కుందుర్పి మండలం వైసిపి ఉపాధ్యక్షులు భీమప్ప జేసీఎస్ కన్వీనర్ ఈ రాము, కలిగిలిమి నాగరాజు, కుందుర్పి రామ్మూర్తి, వార్డ్ నెంబర్ మంజునాథ్, అనేక మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యమంలో అమరులైన వారి త్యాగాలు ఉద్యమానికి ఊపిరి కావాలి

**సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు చెన్నారాయుడు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** విద్యుత్ ఛార్జీలు పెంపు పై ప్రభుత్వానికి వ్యతిరేకంగా 2000 సంవత్సరంలో బషీర్బాగ్ లో జరిగిన పోరాటంలో అమరులైన కమ్యూనిస్టు కార్యకర్తలు త్యాగాలు ప్రజా ఉద్యమాలకు ఊపిరి కావాలని సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు బి చెన్నరాయుడు పేర్కొన్నారు. గురువారం ఉరవకొండలో బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమ కాల్పులలో అమరులైన కార్యకర్తలకు ఆయన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అమలు చేసిన విద్యుత్ విధానాలనే ప్రస్తుత పాలకులు మరోసారి అమలు చేస్తున్నారని దీనికి వ్యతిరేకంగా కూడా ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్తు వినియోగదా రులపై ప్రభుత్వం సర్దుబాటు చార్జీలు అదనపులోడు పేరుతో అదనపు భారాల వసూలు నిలిపివేయాలని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లను బిగించడం ద్వారా విద్యుత్ సంస్థలు కార్పొరేట్ సంస్థలకు లాభం చేస్తూ అదే సమయంలో సామాన్యుల పై అదనపు భారాలు వేస్తుందన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రభుత్వం పూర్తిగా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలను దోపిడికి గురి చేసే ప్రభుత్వ విధానాలను వామపక్షాలు ఐక్యమంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్తు పంపిణీ, నిర్వాహణ వ్యవస్థలను ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అప్పగించడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాల వల్ల వేలాదిమంది ఉద్యోగులు రోడ్డున పడుతున్నారన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించడం వలన ప్రస్తుతం మీటర్లు రీడింగ్ తీస్తూ ఉపాధి పొందుతున్న వాళ్లందరూ ప్రత్యామ్నాయ మార్గాలు వెతుకోవాల్సిన దుస్థితి ఎదురవుతుందన్నారు. ప్రభుత్వాలు స్మార్ట్ గా విద్యుత్ వినియోగదారులను దోచుకోవడానికి పరోక్షంగా చార్జీలు పెంచుతున్నాయని విమర్శించారు. 2000 సంవత్సరం ఆగస్టు 28న బషీర్బాగ్ కాల్పులు మరణించిన ఉద్యమ పోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి..

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి బాల్య వివాహాల నివారణపై సమన్వయ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో ప్రతిరోజు ఒక అంశానికి సంబంధించి ప్రతి శాఖ నుంచి విజయగాథని నాలుగు లైన్లుగా పొందుపరిచి దానికి సంబంధించిన ఫోటోలను అప్లోడ్ చేసే విధంగా చూడాలని తెలిపారు. అధికారులు అందరూ కూడా ఐగాట్ యాప్ ను వినియోగించి అందులో బాల్య వివాహాలకి సంబంధించి శిక్షణలు ఏమైనా ఉంటే అందరూ షేర్ చేసుకోవాలని తెలిపారు. డిఆర్డిఏ మరియు మెప్మా మరియు లీడ్ బ్యాంక్ మేనేజర్ ద్వారా కిశోరి బాలికలకు ఎలాంటి పథకాలు ఉన్నాయో తెలియజేస్తూ ఏదు రోజులలో ఇందుకు సంబంధించిన నివేదిక ఇవ్వాలని, వాటిని జిల్లాలో అందరికీ ఉపయోగపడేలాగా వినియోగించాలని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ రెండు వారాలలోపు బాల్యవివాహాల నిషేధంపై వాల్ పెయింటింగ్స్ వేయడం పూర్తి చేసి నివేదిక అందించాలని జడ్పీ సీఈఓని ఆదేశించారు. పోలీస్ శాఖ వారి నుంచి బాల్య వివాహాలకు సంబంధించిన జిల్లాలో ఎన్ని బాల్యవివాహాలు జరిగాయి, ఎన్ని ఎఫ్ఐఆర్ నమోదు అయ్యాయి, ఎన్ని బైండోవర్లు జరిగాయి అన్న నివేదిక అందించాలని ఆదేశించారు. డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ప్రతి నెల సమావేశానికి హాజరు తప్పనిసరిగా కావాలని, అలాగే వివాహాలు రిజిస్టర్ చేసేటప్పుడు ఆన్లైన్లో నమోదైన వివాహాల రిపోర్ట్ తీసుకొని మీటింగ్ అటెండ్ కావాలని తెలిపారు. రెడ్స్ ఎన్జీవో వారు ఒక వివాహాన్ని రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్టర్ చేయించాలని, ఒక వివాహాన్ని రిజిస్టర్ చేయించడానికి, అందుకు ఎలాంటి ఆధారాలు అవసరం అవుతున్నాయి అన్నది వచ్చే సమావేశంలో తెలపాలన్నారు. వచ్చే సమావేశంలో డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్ జువెనైల్ జస్టిస్ బోర్డు గురించి ప్రజెంటేషన్ ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ముందుగా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.నాగమణి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అభివృద్ధి సూచికను క్షుణ్ణంగా వివరించారు. ఐసిడిఎస్ శాఖ డిస్ట్రిక్ట్ మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి కోఆర్డినేటర్ డా.బి.ఎన్ శ్రీదేవి జిల్లాలో జరుగుతున్నటువంటి బాల్య వివాహాల నివారణ కార్యక్రమాల గురించి క్షుణ్ణంగా వివరించారు. జూన్ 26వ తేదీన జరిగిన సమావేశంలో ఏపి డిపార్ట్మెంట్ కు జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా చూడడానికి ఏమి బాధ్యతలు అప్పగించారు అన్నదానిపై సమీక్షించడం జరిగింది.

**రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన**

# వైసిపి నాయకులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** పరిటాల కుటుంబం పై తీవ్ర విమర్శలు చేసి ఫ్యాక్షన్ గొడవలకు ఆజ్యం పోసేలా.. వ్యాఖ్యలు చేసిన రాప్తాడు మండల ఎంపీపీ భర్త సత్తిరెడ్డి, మారురు మాజీ సర్పంచ్ సాకే వెంకటేశు, వైసీపీ మాజీ మండల కన్వీనర్ రామాంజనేయులు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రామగిరి మండలం నసనకోట గ్రామానికి చెందిన తెలుగుదేశం కార్యకర్త ఏపీ ముత్యాలు గురువారం రామగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏపీ ముత్యాలు మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో రాప్తాడు మండల వైసీపీ నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ.. భూమిరెడ్డి మహానంద రెడ్డిని విమర్శిస్తూ... పరిటాల కుటుంబాన్ని టార్గెట్ చేసి వ్యాఖ్యలు చేయడం చూస్తుంటే మరలా యాక్షన్ గొడవలకు పురులు వేసుకునే విధంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం వైసీపీ కార్యకర్తలు, టిడిపి కార్యకర్తలు ప్రశాంతంగా ఉన్నారని.. ఇలా ప్రజలను, వర్గాలను, కులాలను రెచ్చగొడుతూ ఏదో జరుగుతుందని అపోహలను సృష్టించి... భయభ్రాంతులకు గురిచేసేలా మాట్లాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రామగిరి పోలీసులను ఏపీ ముత్యాలు కోరారు.

# ఉదుగూరులో ఘనంగా గణేశుని నిమజ్జనం



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉదుగూరు గ్రామం నంద గణేష్ ఉత్సవాలలో భాగంగా బుధవారం ప్రతిష్టాపన మరియు నిమజ్జన కార్యక్రమం ఒకే రోజు ఏర్పాటు చేసుకోవడం సందర్భంగా గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వుదుగూరు గ్రామ పురవీధుల గుండా స్వామి వారిని డోలు వాయిద్యాలతో, భక్తి పాటలతో మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై నృత్యాలు చేసుకుంటూ ఊరేగింపు చేసుకుంటూ స్వామి వారి కృపకు పాత్రులు అయినారు. అనంతరం హాజరైన భక్తుల కు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.